

అనుదినం ఉద్యమం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



సంక్షిప్త వార్తలు............



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మండలంలోని పలువురు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి చికిత్సలు పొందిన బాధితులకు బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఎస్ఆర్‌వీ నర్సయ్యకు రూ.60వేల చెక్కు, కె. రాజేశ్వరికి రూ. 20వేలు, మహమ్మద్ సఫియా సుల్తానకు రూ. 2లక్షల చెక్కులను బాదితులకు అందజేశారు. ఎంపీటీసీ జాడి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు పెద్దబోయిన శ్రీనివాస్, సాగర్, స్వరూప సారయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు కాతం యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్‌రావు, తాడూరి రఘు, ఇట్టెం నాగరాజు, ఎగ్గడి కోటయ్య, సాగర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, మహబూబాబాద్ ఐటిడిఏ (డిడి) మంకిడి ఏర్రయ్య పెద్ద కుమారుడు మంకిడి ప్రదీప్ కిరణ్ ఇటీవలే మతి చెందగా అతడి దశదిన కర్మ కార్యక్రమం గురువారం తాడ్వాయి మండలం నర్సాపూర్ గ్రామంలో జరగగా వెళ్ళిన తస్లీమా చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంతో ఉండాలని ఓదార్చారు, ప్రదీప్ మరణించడం బాధాకరమని అన్నారు.

తాడ్వాయి : మహబూబాబాద్ ఐటిడిఏ (డి. డి) మంకిడి ఏర్రయ్య పెద్ద కుమారుడు మంకిడి ప్రదీప్ కిరణ్ ఇటీవలే మరణించాడు, అతడి దశదిన కర్మ కార్యక్రమం తాడ్వాయి మండలం నర్సాపూర్(పిఏ) గ్రామంలో జరగగా గురువారం వెళ్ళిన తస్లీమా చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంతో ఉండాలని ఓదార్చారు, ప్రదీప్ మరణించడం బాధాకరమని,అతడి మతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సాధన కమిటీ జెఏసి అధ్యక్షులు ముంజల బిక్షపతి, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ అయ్యోర్ యానయ్య తదితరులు పాల్గొన్నారు.

శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణానికి చెందిన మెరుగు కవిత - రాజేందర్ ల కుమార్తె వివాహంకు పట్టణం లోని డిఎల్ఆర్ గార్డెన్ లో జరగగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పోరిక గోవిందనాయక్ హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. ములుగు పట్టణానికి చెందిన క్యాతం రాజ్య లక్ష్మి - రాజేందర్ కుమార్తె మధులత వివాహం ములుగు సమీపంలోని లీలా గార్డెన్ అంగరంగ వైభవంగా జరిగగా ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ముడుతన పెళ్లి మోహన్, సీనియర్ నాయకులు బైకానీ ఓదెలు(బుల్లెట్), డోలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- ములుగు

నేడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు, సమావేశానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్ గురువారం పిలుపుని చ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక వర్గ స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరవుతారని తెలిపారు.టిపిసిసి కార్యదర్శులు, టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ, ఎంపీపీ ఎంపీటీసీ,సర్పంచులు సహకార సంఘం చైర్మన్‌లు వైస్ చైర్మన్ లు,జిల్లా సీనియర్ నాయకులు హాజరు కావాలని కోరారు.

రైతుల కన్నీళ్లు కేసిఆర్‌కు కనిపించడం లేదా : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన అన్నదాతలు అల్లాడుతుంటే సీఎం కేసీఆర్‌కు కనిపించడం లేదా అని బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సుబ్బక్క పల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అధ్యక్షతన కార్యకర్తల సమా వేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ రెడ్డి, ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం మాట్లాడారు. రాష్ట్రంలో రైతన్నలు కష్టాలు పడుతుంటే పరిష్కరించలేని సీఎం ఢిల్లీలో బీఆర్ఎస్ భవనాన్ని ప్రారంభించేందుకు వెళ్లడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పంట నష్టపరిహారం ఇస్తానని చెప్పిన హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. మరోసారి రైతన్నల చెవిలో పూలు పెట్టే విధంగా హామీలు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ప్రభుత్వం రైతన్నలకు పంట నష్ట పరిహారం ఇచ్చేవరకు రైతన్నల తరఫున బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు వీరేందర్, సంతోష్, నాయకులు సురేందర్, రాజ్ కుమార్, రమేష్, ధరమ్ సోత్ కుమార్, శోభన్, రవికుమార్, సాయికుమార్, భూక్య రామ్, సుమలత, రాజేష్ ,రాజ్ కుమార్, పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

నేడు హన్మకొండలో మంత్రి కేటీఆర్ పర్యటన

రూ. 178.95 కోట్ల అభివద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ నేడు వరంగల్ మహానగర పాలక సంస్థ , కుడా, ఇతర శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన సుమారు రూ. 178.95 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో సీఎంఏ, స్మార్ట్ సిటీ పథకాల క్రింద రూ. 520 లక్షలతో చేపట్టిన 2 అభివృద్ధి పనులైన మోడల్ వైకుంఠ ధామం , సైన్స్



పార్క్ లను, తెలంగాణ స్టేట్ సైన్స్ టెక్నాలజీ కౌన్సిల్ నిధులతో రూ.850 లక్షల వ్యయంతో నిర్మించిన ఎఎస్సీ, ఎస్టీ సెంటర్ లకు ప్రారంభోత్సవాలు చేస్తారు.పట్టణ ప్రగతి, సిఎంఏ, మునిసిపల్ సాధారణ నిధులు, స్మార్ట్ సిటీ, స్టేట్ గవర్నమెంట్ ఫండ్, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, ఫ్లడ్ డెవల ప్మెంట్ రిలీఫ్ పథకాల క్రింద రూ. 12819 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న 17 అభి వద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అదేవి ధంగా కుడా,ఎస్ డీఎఫ్ పథకాల ద్వారా రూ.3000 లక్షల అంచనాతో చేపట్టనున్న భద్రకాళి మాడ వీధులు, రూ 120 లక్షలతో అంత ర్గత సిసి రోడ్ లకు శంకుస్థాపన, బీసీ సంక్షేమశాఖ నిధులతో 31వ డివిజన్ లో రూ.586 లక్షల అంచనాతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్‌లకు శంకుస్థాపనలు చేయనున్నారు.

గుడిసెవాసులందరికీ వ్యక్తిగత పట్టాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలందరూ ప్రభుత్వ భూములలో తల దాచుకోవడం కోసం గుడిసె వేసుకున్న ప్రతి ఒక్కరికి జీవో నెంబర్ 58, 59 ప్రకారం వ్యక్తిగత పట్టా ఇవ్వాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ కన్వీనర్ బోట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌ని కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇండ్లులేని నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని హనుమకొండ మండలంలో మహాత్మా జ్యోతిరావుపూలే నగర్, సమ్మయ్యనగర్, ఇంజనీరింగ్ కాలనీ, పెద్దమ్మ గడ్డ జ్యోతిబస్ నగర్, ఫేస్-1, ఫేస్-2, పలివేల్పుల భగత్సింగ్ నగర్, ఖాజీపేట మండలం యంఎన్‌నగర్ అక్కడే నివాసముంటున్నారని ఆయన తెలిపారు. వీరికి ప్రభుత్వ పరమైన ఓటరు ఐడి, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంటు మీటరు తదితర ప్రభుత్వపరమైన అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. గతంలో ప్రభుత్వం 58, 59 జీవో ప్రకా రంగా దరఖాస్తు చేసుకోమని చెప్పగా ఆన్లైన్లో దర ఖాస్తు లు చేసుకున్నారని



అన్నారు. ఇంటి సర్వే కూడా పూర్తయిందన్నారు. పట్టాలు ఇవ్వాల్సింది మాత్రమే పెండింగ్ ఉందన్నారు. ఇప్పుడు గతంలో ఆన్లైన్లో చేసిన దరఖాస్తులు లేవనే పేరుతో మళ్లీ ఆన్లైన్ చేసుకోవాలని పేదలకు చెప్పడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. గతంలో ఆన్లైన్లో దరఖాస్తుచేసుకొని సర్వే పూర్త యిన వారికి తక్షణమే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లులేని నిరుపేదలు ఇంటి కిరాయి కట్టలేక ఇబ్బందులు పడుతు ప్రభుత్వ ఇస్తామన్న డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకపోవడంతో పేదలందరు కలిసి ప్రభు త్వ భూములలో గత సంవత్సరం నుండి గుడిసెలు వేసు కొని హనుమకొండ మండలం గోపాలపురం, తెట్టకుంట 964 సర్వే నెం. పలివేల్పుల శివారు పెగడపల్లి రింగ్ రోడ్ వద్ద, ఖాజీపేట మండలం బందం చెరువు, కోట చెరువు, హసన్ పర్తి మండలం చాపలకేంద్రం, పెంబర్తి గ్రామ శివారులో ఎల్కతుర్తి మండల కేంద్రంలో మావు చెరువు, ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో తదితర ప్రాంతాలలో నివాసముంటున్నారన్నారు. వీరందరికి ప్రభుత్వ పరమైన ఆధార్ కార్డులు, ఓటరు కార్డు, రేషన్ కార్డు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాలలోమౌళిక వసతులైన వాటర్, రోడ్, కరెంట్ సౌకర్యం లేక పేదలు అనేక ఇబ్బం దులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వాటర్ రోడ్డు సౌకర్యం కల్పించాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యం చుక్కయ్య టి ఉప్పలయ్య, వంకుడొతు .విరన్న, గుమ్మడి రాజుల రాములు, మంద సంపత్, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు 'పరిశుభ్రతపై పరివర్తన'

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజు 'పరిశుభ్రతపై-పరివర్తన' కార్యక్రమంలోకొనసాగింది. చౌకిదార్ చౌరస్తా నుండి ఉప్పరి వాడ వరకు శుభ్రం చేశారు. రోడ్లు,డ్రైనేజీలు శు భ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని సర్పంచ్ అన్నారు. రోడ్లపై మట్టి,ఇసుక పోగైన వ్యర్థాలలో నిల్వ నీరు చేరితే దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంటిలో వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిల్స్,పాలిథిన్ కవర్లు,చెత్తతో డ్రైనేజీలు నిండిపోతున్నాయని అన్నారు. గ్రామాన్ని మార్చాలన్న ఒకే ఆలోచనతో ప్రజల్లో కనీసం కొంతైన మార్పు సాధించాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. వారానికి ఒక రోజు ఓ గంట సమయం ఇంటి పరిసరాల శుభ్రతగా ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూర్

మండల కేంద్రంలోని రుక్మిణి సత్యభామ సామెత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వేద పండితుల పర్యవేక్షణలో కన్నుల పండుగగా బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నారు. గురువారం వేద పండితులు ఆరుట్ల మాధవ మూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు అభిషేకాలు, మహాసుదర్శన యాగం నిర్వహిం చారు. 108 జంటలకు చెక్ర స్థానాలను నిర్వహించి వేద పండితులు వేద ఆచీర్వచనాలు అందించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ బృందం వంగల బుచ్చి రెడ్డి,మునుకుంట్ల సతీష్, పరికిరాల వాసు,రేవూరి జైపాల్ రెడ్డి,అలువాల రవి,వైనాల శ్యామ్,సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

అంగరంగ వైభవంగా కల్యాణ తంతు

బ్రహ్మోత్సవాల్లో మూడోవ రోజు విశేష పూజలను నిర్వహించిన అనంతరం వేదం పండితులు ఆరుట్ల మాధవ మూర్తి పర్యవేక్షణలో వేద పండితుల బృందం కల్యాణ తంతును నిర్వహించారు. ముందుగా భక్త బందాలు రెండుగా రుక్మిణి సత్యభామలు పల్లకిలో ఊరేగింపుగా తీసుకొని దేవాలయంకు చేరుకున్నారు. మరో బృందం వేణుగోపాల స్వామిని పల్లకిలో కల్యాణ మండపంకు తీసుకొ చ్చారు. ఎదురుకోళ్ల నిర్వహించిన అనంతరం కల్యాణాన్ని నిర్వహించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు స్వాగతం : సరేందర్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరానికి నేడు విచ్చేస్తున్న మంత్రి తారక రామారావు కు స్వాగతమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసు కు రావడానికి కేటీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ కార్య కర్తలు, నాయకులు అభిమానులు శ్రేయోభిలాషలు ప్రతి కార్యకర్త కూడా పాల్గొని కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఆయనవెంట నాయకులు సంపత్, విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి,కుమార్, తదితరులు ఉన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి : గ్రామీణ పేదల సంఘం

నవతెలంగాణ-వేలేరు

ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామీణ పేదల సంఘం (ఓపిడిఆర్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నాల సమ్మయ్య డిమాండ్ చేసారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటివరకు అధికారులు



గానీ, ప్రజా ప్రతినిధిలు గాని గ్రామాలలో పర్యటించి వారికి నష్టపరిహారం గురించి మాట్లాడిన సందర్భాలు లేవన్నారు. ప్రజాప్రతి నిధులు కంటి తుడుపు చర్యగా సర్వేలు చేపడుతున్నారన్నారు. తడిసిన ధాన్యాన్ని రైతుల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ఎకరాకు రూ.20000 నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఆయనవెంట ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు మార్క వెంకటయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు, గ్రామీణ పేదల సంఘం వేలేరు మండల బాద్యులు ఇజగిరి రవీందర్, తదితరులు ఉన్నారు.

5, 6తేదీల్లో ఆదివాసి సంఘం రాష్ట మూడవ మహాసభలు'

నవతెలంగాణ- ములుగు

మే 5, 6 తేదీలలో భద్రాచలం పట్టణంలో నిర్వహించే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఏజీఎస్) రాష్ట్ర మూడో మహాసభలు విజయవంతం చేయాలని సంఘం నగరం మండల కార్యదర్శి తోలెం కృష్ణయ్య పిలుపునిచ్చారు. రేపు



జరగబోయే భారీర్యాలీని ఆరో తేదీన జరిగే మహాసభను జయప్రదం చేయడం కోసం ములుగు జిల్లా వ్యాప్తంగా గిరిజనులు తరలి వెళ్తున్నారన్నారు. జల్ జంగిల్ అమర్ హై నినాదంతో పోరాడిన ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్, గిరిజన గ్రామాల అభివద్ధి, భూమిపై హక్కుల కోసం పోరాడిన ఆదివాసి పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు, తదితరులు పోరాటాల స్ఫూర్తితో గిరిజన అభివద్ధి కోసం టీఏజీఎస్ పోరాడుతుందన్నారు. ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూము లకు పట్టాల కోసం ఉద్యమించిందని అన్నారు. 2016 నుండి 2022 వరకు పెండింగ్లో ఉన్న తునికాకు బోనస్ సాధించిందని గుర్తు చేశారు. ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయాలని, ఎస్టీ జనాభా ప్రాతిపదికన 8.5 శాతం గిరిజన సంక్షేమానికి కేటాయించాలని, జిల్లాలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమల్లో గిరిజన యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యా, వైద్యం, వ్యవసాయం, సాగునీటి పనుల అభివద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. సభలో మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను నెమరు వేసుకొని భవిష్యత్తు మూడు సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధం చేస్తుందని అన్నారు. సంఘం మండల కార్యదర్శి తోలెం కష్ణయ్య, మండల కమిటీ సభ్యులు తరుణ్, సాగర్, ఎట్టి రామ్మూర్తి, దేవయ్య .పగడయ్య. చలపతి లతోపాటు 100మంది కళాకారులు భద్రాచలం తరలి వెళ్లారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా

నవతెలంగాణ -ధర్మసాగర్

ఇటీవల కురిసిన వర్షాలకి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, ఎకరాకు రూ. 20 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మ సాగర్ మండలంలో క్షేత్రస్థాయిలో



వరి మొక్కజొన్న పంటలను ఆ పార్టీ ప్రతినిధి బందం పరి శీలించి, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా మాట్లాడుతూ... పంటల నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని, అధికారులు గ్రామాల్లోకి వెళ్లి సర్వే చేసి వివరాలు సేకరించడం లేదని అన్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన నష్టపరిహారం ఇప్పటి వరకు చెల్లించడం లేదని, కొత్తగా మళ్లీ నష్టపరిహారం చెల్లిస్తామనడం కేవలం రాజకీయ ఎత్తుగడ మాత్రమేనని అన్నారు. పంటల నష్టంపై సమగ్రంగా సర్వే చేయటం లేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి రైతులకు భరోసా కల్పించడం లేదని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని, పంట నష్టపరిహారం అందించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు రొయ్యల రాజు, గోల్కొండ కుమార్, దామెర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌ను చీఫ్‌విప్ ప్రారంభం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ 52డివిజన్ నందిత రేనగర్‌లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పశ్చిమ నియోజకవర్గంలో నాలుగు 5 పార్కులు మాత్రమే ఉండేవని తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని వయసుల వారికి ఉపయోగపడే విధంగా ప్రతి డివిజన్లఓ పార్కుల నిర్మాణం చేసుకున్నామన్నారు. నందిత రే నగర్ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాసరెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు , బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సుగుణాకర్ రెడ్డి, నందిత రే నగర్ అధ్యక్షుడు తూల సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శుల సమ్మె @ 7వ రోజు

నవతెలంగాణ-చిట్యాల

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని, తమ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మండల అధ్యక్షులు వినోద్ రెడ్డి కార్యదర్శి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని జూనియర్ / ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ట్విట్టర్ కార్యక్రమం చేపట్టి తెలంగాణ సీఎంవో, కేటీఆర్ , హరీష్ రావు , దయాకర్ రావు ని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ట్యాగ్ చేస్తూ ట్వీట్స్ రిట్వీట్స్ చేశారు.ఓ చిట్యాల మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మహిళా అధ్యక్షురాలు సునంద రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

కాటారం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ చేపట్టిన దీక్షలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. గురువారం వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. కాటారం మండల కేంద్రమైన గారెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కాటారం, మహాదేవపూర్, పలిమెల, మహా ముత్తారం, మల్హర్ మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఐదు మండలాల పంచాయతీ కార్యదర్శులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు.

వినూత్న రీతిలో నిరసన

గణపురం : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సమ్మె గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న పంచాయితీ కార్యదర్శుల వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు శరత్, పుష్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్, సాయిని రమేష్. శఫీ. రాజు. అజయ్. నరేష్. రాకేష్, నవీన్, శ్రావణి, దివ్య శ్రీ , సరిత, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.ఓ

వంట వార్పు చేపట్టి నిరసన.

రేగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె గురువారానికి ఏడో రోజు చేరుకోగా సమ్మెలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు వంటావర్పు చేసుకుంటూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శిల అధ్యక్షులు మాచపాక శ్రీనివాస్ మాట్లాడారు. సమ్మె చేస్తూ ఏడు రోజులైనప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. జేపిఎస్, ఓపిఎస్ కార్యదర్శులను రెగ్యులరేషన్ చేయాలని కోరారు. ఈ కార్యదర్శులు రమాదేవి కుమార్ శంకర్ కోటి మమత రాజేందర్ నవ్య శ్రీకాంత్ తిరుపతి మనోజ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

జెపిఎస్, ఒపిఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి.

మల్హర్‌రావు : జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్యదర్శులను నోటిఫికేషన్ ప్రకారం 3 సంవత్సరాలకే రెగ్యులరైజేషన్ చేయాల్సి ఉన్నా, ప్రొబేషనరీ కాలాన్ని ఇంకొక సంవత్సరం పొడిగించి 4 సంవత్సరాలుగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు,సిబ్బందితో కలిసి కష్టపడి పనిచేయటం ద్వారా గ్రామలన్ని సస్యశ్యామలం అయ్యాయన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కాజీపేట



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నేడు వరంగల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా కార్యక్రమాలను నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బస్కే దశరథం గురువారం పేర్కొన్నారు. వరంగల్ నగరానికి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవనికి విచ్చేస్తున్న మంత్రికి ఘన స్వాగతం పలికేందుకు ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో మరల విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.



విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యుత్ ఏడీఈ గంగారెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి


విద్యుత్ ప్రమాదాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏడీఈ గంగారెడ్డి అన్నారు. హసన్‌పర్తి మున్సిపల్ కార్యాలయం ముందు ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం.. భద్రత సూచనలు పాటిద్దాం.. అనే నినాదంతో విద్యుత్ వినియోగదారులు భద్రత సూచనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. వర్షాకాలంలో వినియోగదారులు ప్రమాదాలలో నుండి రక్షించుటకు అనేకమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతు సోదరులకు బావుల వద్ద ఉన్న విద్యుత్ స్తంబాలను ముట్టుకోవద్దన్నారు. ప్రకతి వైపరీత్యాల వల్ల తీగలు తెగిపోవడం, స్తంభాలు విరగడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి విద్యుత్ ఏఈ మంగమ్మ, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్లు గోవర్ధన్‌రెడ్డి, రౌతు రమేష్, లైన్‌మెన్‌లు ఆకుల రాజేందర్, కుమారస్వామి, రాజుకుమార్, చంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి కేటీఆర్ రాక

రూ.181.45 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

పార్టీ శ్రేణులతో సమావేశం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర మున్సిపల్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె. తారకరామారావు శుక్రవారం హన్మకొండ జిల్లాలో పర్యటించనున్నారు. నగరంలో రూ.181.45 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్నం 2.45 గంటలకు రానున్న మంత్రి కేటీఆర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాక సాయంత్రం 6.30 గంటలకు కాజీపేట సెయింట్ గాబ్రియేల్స్ హై స్కూల్ మైదానంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనకు సంబంధించి ఇప్పటికే జిల్లాకు చెందిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌లు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అన్ని ఏర్పాట్లు చేశారు. వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్మార్ట్ సిటీ పథకం కింద పలు పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలతోపాటు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారిక కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే మంత్రి కేటీఆర్ పర్యటన ఖరారైంది. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు బిఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం ఇవ్వనున్నారు.

వరంగల్ నగర అభివృద్ధికి రూ.2,500 కోట్లు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ మహానగర అభివృద్ధికి రూ.2,500 కోట్ల నిధులను తెచ్చామని, సీఎం కేసీఆర్ ఆశీస్సులు, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల సహకారంతో రూ.2,000 కోట్లకుపైగా ఖర్చు చేశామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం హన్మకొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ శుక్రవారంనాడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రూ.181.45 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారన్నారు. శుక్రవారం ఉదయం సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో తొలుత పర్యటిస్తారని, అక్కడే బహిరంగసభలో మాట్లాడుతారని, అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు హసన్‌పర్తి మండలం ఎర్రగట్టుగుట్టలో కిట్స్ కాలేజీ జరిగే కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్స్‌ను తిలకిస్తారన్నారు. అనంతరం హెచ్‌ఓడిలు, విద్యార్థులతో జరిగే ముఖాముఖిలో పాల్గొంటారన్నారు. సాయంత్రం హసన్‌పర్తి బాలాజీ గార్డెన్‌లో కేసీఆర్ కప్ బహుకరణ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5.00 గంటలకు లష్కర్ బజార్ మర్కజీ స్కూల్‌లో నగరంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. సాయంత్రం 5.30 గంటలకు నాయుడు పెట్రోల్ బంకు సమీపంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. 6.00 గంటలకు హన్మకొండలోని ఇందిరానగర్‌లో రైతు రుణ విమోచన కమిషన్ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఇంటిని సందర్శిస్తారని, 6.15 గంటలకు గాంధీనగర్‌లోని మోడల్ వైకుంఠ ధామానికి ప్రారంభోత్సవం చేస్తారని చెప్పారు. సాయంత్రం 6.30 గంటలకు కాజీపేట సెయింట్ గాబ్రియేల్స్ హైస్కూల్ మైదానంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని వివరించారు. ఈ సమావేశంలో ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ జడ్పీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, ఎమ్మెల్సీ పోచం పల్లి శ్రీనివాస్‌రెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి. రంగనాథ్, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి. ప్రావీణ్య, కుడా ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు మండలం రాయిని గూడెం గ్రామం రైతులు ఆరబోసిన ధాన్యం రాశులను రైతు సంఘం నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు వివిధ రకాల పంటలు రైతులు నష్టపోయారని నష్టపోయిన పంటలను ప్రభుత్వ అధికారులు వెంటనే పరిశీలించి నష్టాన్ని అంచన వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అన్నారు. కళ్ళల్లో అరబోసిన తడిసిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు.148 కేంద్రాలు లక్ష్యంగా పెట్టుకున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా ప్రకతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాలను కాపాడుకోవడానికి రైతులకు కావలసిన పరదాలు సప్లై చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కేంద్రాల వద్ద అకాల వర్షాలకు తడవకుండా ధాన్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రభుత్వమే పరదలు సప్లై చేసి ఇవ్వాలని అన్నారు. నష్టపోయిన పంటలను అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక వెంటనే పంపాలని నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ పరిహారం అందే విధంగా అధికారులు చొరవ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, గిరిజన సంఘం జిల్లా నాయకులు ,తవిటి నారాయణ, కన్నాయి గూడెం ఉపసర్పంచ్ పాయం ఫాతిమా,మంకిడి కష్ణ, కొట్టెం లింగస్వామి, శోభను, పాపయ్య, గొంది రవికుమార్, ముత్తారావు, 50మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వకుంటే ప్రభుత్వం భరతం పడతాం..

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



280 సర్వే నెంబర్ ఎర్ర చెరువులో వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలి ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని పోరాటం చేస్తేనే భూమి మనకు దక్కుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 280 సర్వే నెంబర్ కారల్ మార్క్స్ కాలనీలోని ఎర్ర చెరువు గుడిసె సెంటర్ ను ఆయన 100 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి శత దినోత్సవ వేడుకలను సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు గుడిసె సెంటర్లో ఉన్న 3 వేల మంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఎర్ర చెరువు లో వేసుకున్న గుడి సెంటర్ కు స్వాతంత్ర సమరయోధుడు, పోరాట పటిమ కలిగిన భగత్ సింగ్ కాలనీగా నామకరణం చేశారు. ఈ కాలనీలో అర్హులైన వారిని రెండు మూడు రోజుల్లో లిస్ట్ ఫైనల్ చేసి జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అతి చిన్న వయసులో బ్రిటిష్ పార్లమెంట్ పై బాంబు దాడి చేసిన పోరాట యోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో ఈ భూమిని సాధించుకోవాలని కోరారు. ప్రభుత్వం 58, 59 జీవో మళ్ళీ నెల రోజుల పాటు పెంచడం జరిగిందని, అందులో అర్హులైన ప్రతి ఒక్కరు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2023 ఎన్నికల్లో ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలంటే పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలంతా ఏకమై ప్రభుత్వం భరతం పడతారని హెచ్చరించారు. భగత్ సింగ్ కాలనీ కాలనీలో మంచినీరు, రోడ్లు, కరెంట్ మౌలిక సదుపాయాలను కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే ఎర్ర చెరువులో వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలి ఇస్తేనే ఓట్లు వేస్తామని వివరించారు. కాంగ్రెస్ ,బిజెపి మీకు మేము అది చేస్తాం ఇది చేస్తామని చెప్పుకుంటున్నారు. ఎప్పుడైనా ఈ నాయకులు కాలనీ సందర్శించారా అని ప్రశ్నించారు. ఎర్ర చెరువు కింద ఆయకట్టు లేదు పారకం లేదని, వెంటనే ప్రభుత్వం కన్వర్షన్ చేసి భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ కాలనీ లో ప్రజలందరూ ఇండ్లు నిర్మించుకొని 100 రోజుల పండుగ కాకుండా 100 సంవత్సరాల పండుగ జరుపుకోవాలని భూపాలపల్లి లోనే ఆదర్శవంతమైన కాలనీగా భగత్ సింగ్ నగర్ ను తీర్చిదిద్దాలని సూచించారు. పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కొరిమి సుగుణ,క్యాతరాజ్ సతీష్,కుడుదుల వెంకటేష్, శ్రీకాంత్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్నిఆదుకోవాలి

అకాల వర్షాలు,వడగండ్లతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం జిల్లాలో పంటలు నష్టపోయిన ప్రాంతాలను సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించి ఆయన మాట్లాడారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మిర్చి,వరి,మొక్కజొన్న,ఉద్యాన వన పంటలకు ఎకరానికి రూ. 30వేల నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. జిల్లాకో నోడల్ అధికారిని నియమించి సమగ్ర సర్వే చేయాలన్నారు. అధికారులు గ్రామాల వారిగా సందర్శించి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. పకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.10వేలు ఇస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. ప్రతి జిల్లాలో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. అలాగే తడిసిన ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి పైండ్ల శాంతి కుమార్, మండల కార్యదర్శి కుదుదుల వెంకటేష్, జిల్లా నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, నిమ్మల సారయ్య, గుంటి చంద్రమౌళి, అన్నారపు రాజేందర్, ఎండి. నభి తదితరులు ఉన్నారు.



డబుల్ బెడ్ రూం ఇండ్ల చివరి దశ పనులు

త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో రెండవ విడతగా జరుగుతున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చివరి దశ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భాస్కర్ గడ్డ లో నిర్మిస్తున్న 416 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులు, జంగెడు రోడ్డు విస్తరణ పనును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భాస్కర్ గడ్డ వద్ద రూ.22.48 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 416 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేసే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేశాలపల్లిలో నిర్మించి లబ్ధిదారులకు అందజేసిన 544 డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద కనీస మౌలిక వసతులు సంప్ నిర్మాణం, విద్యుత్ వైరింగ్ పనులు వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు విద్యుత్ కనెక్షన్ అందించేందుకు డీడీ తీయాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ , పబ్లిక్ హెల్త్ అధికారుల సమన్వయంతో మున్సిపల్ శాఖ అధికారులు తాగునీటి పైప్ లైన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జంగేడు రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూ. 4 కోట్లతో అంబేడ్కర్ విగ్రహం నుంచి జంగేడు వరకు సుమారు కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ నిధులు మంజూరు చేసిందని అన్నారు. అవసరమైన భూమి సేకరణకు సామరస్యంగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణలు తొలగించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం రేగొండ మండలం తహసిల్దార్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధికారి,తహసిల్దార్ లతో ఉపాధి హామీ పనులు లేబర్ టర్న్ అవుట్ , భూ సమస్యలు ,భూ సర్వే ల పై సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, పి ఆర్ డిఈ వెంకటేశ్వర్లు, రేగొండ ఎంపిడిఓ, ఎంఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ

రేగొండ : మండల తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను, హాజరు పట్టికలను, సిబ్బంది పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో రివ్యూ సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని చిన్నకోడపాక, రామన్నగూడెం గ్రామాల్లో కొనసాగుతున్న డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా నాణ్యతగా పూర్తిచేసి లబ్దిదారులకు అందుబాటులోకి వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. ఉపాధి హామీలో ఎక్కువ మంది కూలీలకు పని దినాలు కల్పించే విధంగా చూడాలని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా వేగవంతంగా పనులు చేయాలని సూచించారు. తహసిల్దార్ షర్ఫుద్దీన్ ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఎంపిఓ రాంప్రసాద్, ఏపీవో జమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

దాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని సొసైటీ, ఐకెపీ, మాక్స్, ఓడీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్ గురువారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సెంటర్లలో ఎదురవుతున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకు న్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిభందనల మేరకు కాంటాలు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తేవాలని తహసీల్దార్, ఆర్ఐలను ఆదేశించారు. అనంతరం తసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ధరణి, గ్రీవెన్స్, మీసేవ సర్టిఫికెట్ల పెండింగ్, కోర్టు కేసులు, ప్రజావాణి పెండింగ్ అర్జీలపై అధికారులతో సమీక్ష నిర్వహించి పెండింగ్ అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, పౌర సరఫరా శాఖా కార్పొరేషన్ జిల్లా మేనేజర్, ములుగు, మంగపేట తహసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నామామాత్రంగానే.....

మండల సర్వసభ్యసమావేశం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కేతపాక సునితరాజు అధ్యక్షతన జరిగింది. జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురెందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, రైతు బందు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, ఎంపీడీఓ రామక్రిష్ణ, తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావుతోపాటు నలుగురు సర్పంచ్‌లు, మరో ఇద్దరు ఎంపీటీసీలు, వివిద విభాగాల అధికారులు హాజరయ్యారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు హాజరుకాకపోవడంతో వచ్చిన కొంతమంది ప్రజాప్రతి నిధులు మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేయాల్సిన తీర్మాణాలు, విధివిధానాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చ జరగాల్సి ఉండగా అవేమి పట్టనట్లు అధికారులు తూతూ మంత్రంగానే సమావేశాన్ని నిర్వహించి చేతులు దులుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత వర్షాకాల విపత్కర పరిస్థితులలో రైతులకు జరిగిన నష్టాన్ని గుర్తించి రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిందని కేంద్రం కూడా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని రైతులకు అందించేలా విధివిధానాలు రూపొందించి అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసందానం చేయాలంటూ సభికులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఆయా శాఖల పనితీరుపై సమీక్ష జరుగుతుండగానే సంబంధిత అధికారులు తమ పని అయిందని భావించి చేతులు దులుపుకొని వెళ్లిపోవడం ఒక వంతు అయితే కొంతమంది అధికారులు సమావేశ గదిలోనే ఎవరికి వారే ముచ్చట్లు చెబుతూ, సభలోనే నిద్రపోవడం గమనించి సభాధ్యక్షురాలు చూసిచూడనట్లుగా వ్యవహరించడం పలువురిని నిశ్చేష్టులకు గురిచేసింది. మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్యసమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కుబడిగా వ్యవహరించడం పట్ల ప్రజలకు ఏవిధమైన న్యాయం చేస్తారని పలువురు ప్రశ్నించడం గమనార్హం.

అధికారులు సహకరించాలి : సర్పంచ్‌లు అరుణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలని నాగారం సర్పంచ్ అరుణ్‌కుమార్, పెసరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం అర్హులైన అనాధలకు అందజేసేందుకు లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు పంచాయతీ కార్యాలయంలో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధి గ్రామాలలో విద్యుత్ లైన్ల పునరుద్ధరణతో పాటు విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో రైతులు తమ వ్యవసాయ భూములను సాగుచేసుకుంటున్నప్పటికి ఇప్పటి వరకు పలువురికి పట్టాదారు పాసు పుస్తకాలు అందలేదని, రెవెన్యూ అధికారులు సంబంధిత జిల్లా కలెక్టర్లకు సమాచారం అందించి పట్టా పాసు పుస్తకాలు అందజేయాలన్నారు. సర్పంచ్‌లు తిరుపతి వెన్నయ్య, సూనావత్ ఐలయ్య ఎంపీటీసీలు జక్కి మంజుల, ఆకుల ఇంద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

హన్మకొండలో మోషన్ ఐఐటి, నీట్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ నయంనగర్‌లో రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటి నీట్ ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూట్ నూతన బ్రాంచ్‌ను మోషన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్ సీఈఓ నితిన్ విజయ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నితిన్ విజయ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 60 పట్టణాల్లో మోషన్ బ్రాంచ్ లు స్థాపిం చి వేల మంది ఐఐటి, మెడికల్ విద్యార్థులను తయా రు చేసిన ఘనత ఉందని అన్నారు. ఐఐటి మెడికల్ కోచింగ్‌కు సంబంధించిన విద్యా ప్రణాళిక అంతా కోటా రాజస్థాన్ హెడ్ సెంటర్ నుండి ఉంటుందని అన్నారు. ఐఐటీ మెడికల్ సీట్లు సాధించాలనుకునే విద్యార్థులు హన్మకొండ మోషన్ కాలేజీ లో చేరాలని కోరారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగ ల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని మాట్లాడారు. ఐఐటి మెడికల్ కోచింగ్‌కు దేశంలోనే ప్రసిద్ధిగాంచిన మోషన్ ఐఐటి, నీట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ మన హన్మకొండలో ప్రారంభించడం శుభసూచకమని అన్నారు. ఇకనుండి ఐఐటి, మెడికల్ కోచింగ్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి అవస్థలు పడనవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఎస్సార్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ ఏనుగందుల వరదరెడ్డి, ఎన్ఐటి రిజిస్టర్ గోవర్ధన్ రావు, కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్, శివాని విద్యాసంస్థల ఛైర్మన్ తాళ్లపల్లి స్వామిగౌడ్, ఆర్ది విద్యాసంస్థల డైరెక్టర్లు రామ్మూర్తి, మల్లేశం, 52వ డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, మోషన్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ హన్మకొండ బ్రాంచ్ ఛైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బ్రాంచ్ మేనేజర్ చిర్ర గణేష్ గౌడ్యాలెజీ సిబ్బంది



పాల్గొన్నారు.





సమావేశానికి సార్లేరీ ?- నాలుగేళ్లుగా ఇదేతంతు

26 శాఖలకు 10 కూడా హాజరుకాలే
మండల పరిషత్ సమావేశాన్ని భహిష్కరించిన ప్రజాప్రతి నిధులు





నవతెలంగాణ -వెంకటాపురం

మండల పరిషత్ సమావేశానికి సార్లే రాలే ...గ్రామాల్లో ఉన్న ప్రసా సమస్యలు ఎవరితో చర్చిచాలే... అంటూ ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశాన్ని భహిష్కరించి నిరసన తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేవ మందిరంలో ఎంపీపీ చెరుకూరి సతీష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశానికి 26 శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉంది. మధ్యోహ్నం దాటినా పట్టు మని పదిమంది అధికారులు హాజరుకాలేదు. వచ్చిన అధికారులు సైతం పూర్తిస్థాయి అధికారులు కాకుండా క్రిందిస్థాయి అధికారులు హాజరయ్యారు. మండల సమస్యలు అధికారులు, ప్రజాప్రతి నిధులు చర్చించేందుకు మూడు నెలలకోక సారి జరుగు తున్న సర్వ సభ్య సమావేశాలకు అధికారులు డుమ్మాకొట్టారు. దాంతో ప్రజాప్రతి నిధులు అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రాకుండా సమావేశం ఏలా నిర్వహించాలంటూ ప్రజా ప్రతి నిధులు సర్వసభ్య సమావేవం భహిష్కరించారు. ఎంపీడీఓ బాబు నచ్చ జేప్పే ప్రయత్నం చేశారు. నాలుగెళ్లగా మండల పరిషత్ సమావేశానికి ముఖ్య శాఖల అధికారులు గైర్హాజరు అవుతున్నారు. గైర్హాజరైన అధికారులకు నోటీసులు అందజేశారా .. ఎంత మంది అధికారుల పై ఉన్న తాదికారులు చర్యటు తీసుకున్నారు, అంటూ జడ్పీటీసీ పాయం రమణ, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, రామచంద్రావురం సర్పంచ్ అట్టం సత్యనారాయణ, ఎంపీటీసీ సీతాదేవి, రవి నిలదీశారు. ఇకనైనా గైర్హాజరు అయిన అధికారుల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దాంతో సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్టు ఎంపీపీ చెరుకూరి సతీష్ ప్రకటించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు చిడెం యామిలి, ఆదిలక్ష్మి, తహసీల్దారు అంటి నాగరాజు, సర్పంచ్‌లు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు..



'విద్యుత్ భద్రత నిబంధనలు పాటించాలి'

నవతెలంగాణ-గోవిందరావుపేట

వినియోగదారులు విద్యుత్ భద్రత నిబంధనలు పాటించా లని ములుగు జిల్లా విద్యుత్ శాఖ ఏడిఈ శైలేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా వినియోగదారులకు పలు భద్రతా సూచనలను చేశారు. విద్యుత్తు భద్రత వారోత్సవాల పురస్కరించుకొని వినియోగదారులు విద్యుత్ సమస్యల పట్ల అభద్రతాభావంతో ఉండ కూడదని అన్నారు. విద్యుత్తుకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్న ప్రమాదాలకు ఆస్కారం ఉన్న వెంటనే సిబ్బంది దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. స్థానిక ఏఈ తారాచంద్ సబ్ ఇంజనీర్ సుమంత్ లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య పీ మల్లారెడ్డి జూనియర్ లైన్మెన్లు జయకుమార్ స్వామి సుధీర్ రెడ్డి జేఎల్ఎంలు హనుమాన్ కార్మికులు మండల ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలకు ప్రజలు దూరంగా ఉండాలి

ములుగు : విద్యుత్ ప్రమాదాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఎన్పీడీసీఎల్ మల్లంపల్లి సెక్షన్ ఏఈ వేణుగోపాల్ తెలిపారు. మల్లంపల్లి సెక్షన్ పరిధి అబ్బాపూర్ ఎస్ఎస్‌లో గురువారం విద్యుత్ భద్రత వారోత్సవాలు గోడపత్రికను ఆవిష్కరించారు. మల్లంపల్లి సెక్షన్ గృహ, వ్యవసాయ వినియోగదారులను ప్రజాప్రతినిధులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరా లో లోపాలుంటే ఎన్పీడీసీఎల్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. గ్రామ రైతులు సొంత, సొంతంగా మరమ్మత్తులు చేసేందుకు ప్రయత్నాలు చేయవద్దన్నారు. గ్రామాల్లో అక్రమంగా విద్యుత్తును వినియోగించవద్దన్నారు. వ్యవసాయ మోటర్లు కెపాసిటర్లకు అమర్చుకోవాలని సూచించారు. సంస్థ సిబ్బంది సకాలంలో స్పందించకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 18004250028 హెల్ప్ లైన్ నెంబర్‌కు 1912 ఫోన్ చేయాలని సూచించారు. సబ్ ఇంజనీర్ వెంకటేష్, లైనిన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, లైన్మెన్ జాఫర్ పాషా, జేఎల్ఎం గణేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ పరికరాలు వాడకంపై అవగాహన

మహాదేవపూర్ : మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ పరికరాలు వాడకంపై ప్రజలకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 1వ తేదీ నుండి 7వ ఇదివరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఏఈ శ్రీకాంత్ తెలిపారు. రైతులు పొలాల్లో పనిచేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. మహాదేవపూర్, పలిమెల ఏఈలు శ్రీకాంత్, మంగిలాల్, సబ్ ఇంజనీర్లు చందు హాసిని సుమంత్, లైన్ ఇన్స్పెక్టర్ కొమరయ్య, లైన్మెన్ షౌకత్ అలీ తోపాటు విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకులు అందరికి బీమా వర్తింప చేయాలి : కేజీకేఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా గీతా కార్మికులందరికీ బీమా సౌకర్యం వర్తింపజేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి వత్సవాయి సారయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధి తాటి వనంలో సంఘం అధ్యక్షులు మాచర్ల ఎలందరం అధ్యక్షతన సంఘం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రైతు బీమా తరహాలో గీత కార్మికుల కు రూ.5 లక్షలు బీమా సౌకర్యం కలిపిస్తున్నందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి వచ్చావాయి సారయ్య గౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మికులు ప్రమాద వశాత్తు తాటి చెట్టుపై నుండి కిందపడితే మృతి చెందితేనే కాకుండా సహజ మరణానికి కూడా బీమా వర్తింప చెయ్యాలని డిమాండ్ చేశారు.. శాశ్వత వికలాంగులు అయినా వారికీ కుడా ఈ బీమా వర్తింప చెయ్యాలని అన్నారు. ప్రమాదం గురి అయినా గీత కార్మికుల కు ప్రభుత్వమే పూర్తిగా మెరుగైన వైద్యం అందేవిదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల కు అందరికి సెఫ్టీ మోకులు అందించాలని, తదితర డిమాండ్లు నెరవేర్చాలన్నారు. సమస్యల పరిష్కారం కొరకు గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోనగాని సారయ్యగౌడ్, చల్వాయి గీత పారిశ్రామిక సహకార సంఘం. ఉపాధ్యక్షులు. అన్నపురం సదయ్యగౌడ్. గొపగాని ఐలయ్యగౌడ్.మునిగాల సదానందం గౌడ్. చెవుగాని ఆంజనేయులు గౌడ్, మద్దెల ఐలుమల్లు గౌడ్. ఎరుకొండ రాముడు. మాచర్ల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కార్ డ్రైవింగ్ శిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-వేలేరు

నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఫౌండేషన్ సీఈవో భరత్ మాట్లాడుతూ.. గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు తమ ఫౌండేషన్ తరపున సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అనే నినాదంతో వివిధ రంగాల్లో రాణించేందుకు ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగానే నేడు వేలేరు గ్రామంలో ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తోపాటు ఎంప్లాయిమెంట్ కూడా చూపించబడునని తెలిపారు. అనంతరం సర్పంచ్ మాధవరెడ్డి మాట్లాడుతూ 15 రోజులు నడిచే ఇట్టి ఉచిత శిక్షణ శిబిరాన్ని గ్రామంలోని యువత సద్వినియోగం చేసుకొవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8886435973 సంప్రదించాలన్నారు. ఉప సర్పంచ్ ఎండి సద్దాం హుస్సేన్, ఎంపీటీసీ ఇట్టబోయిన సంధ్య, నిర్వహకులు కిరణ్, రాజు, శిక్షణ అధికారి అనిల్, అభ్యర్థులు పాల్గొన్నారు.

'కేటాయించిన స్థలాన్ని వదిలేదు లేదు'

నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వం ఉద్యోగులకు కడిపికొండ లో కేటాయించిన స్థలాన్ని వదిలేదు లేదని టీఎన్‌జీఓస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు. గురువారం యూనియన్ అత్యవసర సమావేశం కలెక్టరేట్ లోని టీఎన్‌జీఓస్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడిపకొండలో ప్రభుత్వం కేటాయించిన 32 ఎకరాల స్థలంలో కబ్జా దారులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలు ఆపకుంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఉద్యోగుల కుటుంబాలతో సామూహిక నిరాహారదీక్షలు చేసేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు.జిల్లా పర్యటనకు వస్తున్న మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం సమర్పిస్తామన్నారు. స్థలం విషయమై ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవుతామన్నారు. జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య మాట్లాడుతూ కబ్జాదారులు అక్రమ నిర్మాణాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం నాయకులు శనిగరపు శ్యామ్ సుందర్,రాము నాయక్,సారంగపాణి, మొయిస్,లక్ష్మి ప్రసాద్ జిల్లా నాయకులు సలీంచీకటి శ్రీనివాస్,రాజమౌళి, బింగి సురేష్, రాజేష్ ఖన్నా,రాజ్యలక్ష్మి, జయంతి, శ్రీలత, పావని, రజిత, కల్పన, రామ్ ప్రసాద్,రాజీవ్, భరత్,ప్రణయ్,గౌతమ్,పృథ్వి,భగవన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నేపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -తాద్వాయి



మండలంలోని ఊరటం గ్రామపంచాయతీ పరిధిలోగల కన్నెపల్లి గ్రామంలో మ్యాక్స్ వరిధాన్యం కొనుగోలు కేంద్రం గురువారం ములుగు జడ్పీ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి స్థానిక సర్పంచ్ గొంది శ్రీధర్ అధ్యక్షతన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఎంపీపీ గొంది వాణిశ్రీ, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య, మేడారం సర్పంచ్ చిడెం బాబురావు, యంఆర్‌పీఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి గజ్జెల ప్రసాద్, మ్యాక్స్ సంఘం అధ్యక్షురాలు మెడిషెట్టి ఓమ్రా, వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ గొంది సరిత, మేస్త్రి దేవులపల్లి రాజయ్య, పలు గ్రామాలకు చెందిన పెద్ద మనుషులు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని దోమెడ, తిమ్మాపూర్, రామచంద్రునిపేట గ్రామాల్లో సొసైటీ దాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంబించినట్లు చైర్మన్ తోట రమేష్ తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలొ సొసైటీ డైరెక్టర్ కొమరం బాబు, సీఈఓ జగన్నాధరావు, రైతులు జలసూత్రం సమ్మయ్య, రాణిమేకల గోవిందారావు, పగడాల వెంకటరెడ్డి, వాసురెడ్డి సంపత్ రెడ్డి, కొమరం లక్ష్మయ్య, పుప్పాల వీర స్వామి, సోమయ్య, సెంటర్ ఇంచార్జ్ జలసూత్రం శ్రీనివాస్, రేసు రమేష్, శ్యాంకుమార్ పాల్గొన్నారు

సద్వినియోగం చేసుకోవాలి : పీఏసీఎస్ చైర్మెన్ క్రాంతి

నవతెలంగాణ-చిట్యాల



రైతులు వద్ద కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అందుకుతండ, గిద్దేముత్తరం గ్రామాల్లో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి టెకుమట్ల జెడ్పీటీసీ పులితిరుపతితో కలిసి ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడొద్దని రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. కొనుగోలు నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మూడు గ్రామాల సర్పంచులు సునీత అంజిరెడ్డి , పోలవేన. పోశాలు , సిద్ధాంకి భాస్కర్ , గిద్ద ముత్తారం ఎంపిటిసి పప్పుల విజయ సంజీవ్, సీఈఓ మొగిలి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పంచిక మహేష్, సీనియర్ నాయకులు కూర మైపాల్ రెడ్డి , అజ్మీర నంద నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

నవతెలంగాణ-గణపురం



రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బస్వారాజుపల్లి, జంగుపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు చెరుకు కుమారస్వామి, తాళ్లపల్లి మంజుల భాస్కర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొనుగోలు నిర్వహణలో ఇబ్బందులు ఉంటే పాలక వర్గం దష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎంపీటీసీ జంగిలి భవిత, సొసైటీ డైరెక్టర్లు దుగ్యాల సధాకర్ రావు, నామాల రమేష్, సీఈవో విజయ్, కార్యాలయ సిబ్బంది బిక్షపతి, కిరణ్, కిషన్ రావు, శంకర్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మార్త శ్రీనివాస్, చెన్నవోయిన కష్ణ, నాయకులు పాల్గొన్నారు.

'కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి'

నవతెలంగాణ- టేకుమట్ల



రైతులందరూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటుగా మండలంలోని వెలంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. రైతులందరూ సెంటర్ సిబ్బందికి సహకరించాలని, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్, సర్పంచులు పొలాల సరోత్తమ్ రెడ్డి, మిట్టపల్లి వనమ్మ రామచందర్, ఎంపీటీసీలు ఆది సునీత రఘు, సంగి రవి, టిఆర్ఎస్ మండల నాయకులు బోడ్డు సదానందం, తోట గట్టయ్య, బొల్లు సరోత్తమ్ రెడ్డి, స్వామి, లక్ష్మయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ పార్టీ పరిశీలన

ఎకరాకు రూ.20వేల ఆర్థిక సాయం అందించాలి
నియోజక వర్గ కో ఆర్డినేటర్ రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని రామచంద్రపూర్ గ్రామములో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క పిలుపుమేరకు ఇటీవలే కురిసిన వర్షాలకు వడగండ్ల వాన గాలి దుమారం వలన వరి, మొక్క జొన్న పంటలు పూర్తిగా దెబ్బ తినగా ఆ పంటలను గురువారం కాంగ్రెస్ పార్టీ బందం పరిశీలించింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కో ఆర్డినేటర్, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవలే కురిసిన కురుస్తున్న వర్షాలకు గాలి దుమారనికి ములుగు నియోజక వర్గం లో వందలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చినట్లు వచ్చి అకాల వర్షాల వలన వరి మొక్క జొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఎకరాకు 20 వేల నష్ట పరిహారం చెల్లించాలని లేని యెడల రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి, కొండం రవీందర్ రెడ్డి, నాయకులు కరివేద రాజిరెడ్డి, మూల రవీందర్ రెడ్డి,హాట్కర్ స్వామి, పోరిక ప్రమీల, బేతి రాజీరెడ్డి, రాయికంటి కుమారస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు గుండ భిక్షపతి, కందికొండ శ్రవణ్ కుమార్. ఇజ్జిగిరి రాజు, సాధం అశోక్, సాధం అనిల్ , గొర్రె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ పశ్చిమలో తిరుగులేని నేత 'దాస్యం'

కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలి
బీఆర్ఎస్ సీనియర్ నేత పెర్కారి శ్రీధర్‌రావు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ పశ్చిమలో తిరుగులేని నేత చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అని బీఆర్ఎస్ సీనియర్ నేత పెర్కారి శ్రీధర్‌రావు అన్నారు. చీఫ్‌విప్ దాస్యంను ఆయన కలిసి పూల మొక్క అందజేసి ఆయన మాట్లాడారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కెసిఆర్ పనిచేస్తున్నాడన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమపథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. రైతు బంధు, రైతు భీమా, మిషన్ భగీరథ, తదితర అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.దళితుల అభ్యున్నతి కోసం దళితబంధు ప్రవేశపెట్టారన్నారు. అదానీ, అంబానీలకు అండగా నిలుస్తున్న మోడీ నుండి దేశాన్ని రక్షించుకునేందుకు సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మార్చారన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తి దాస్యం అన్నారు. దాస్యం గెలుపుకోసం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహిళా సంఘాలు, వివిధ వర్గాల వారు, విద్యార్థి సంఘాల నేతలు ముందుండి పనిచేస్తారన్నారు. కెసిఆర్ కేటీఆర్ కు అత్యంత ఆత్మీయుడు కెసిఆర్ కుటుంబీకుడు దాస్యంకు వరంగల్ పశ్చిమలలో తిరుగులదన్నారు. నేడు మంత్రి కేటీఆర్ హనుమకొండ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రూ.200 కోట్ల అభివద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. వాటని కేటీఆర్ ప్రారంభిస్తారన్నారు. సమ్మయ్యనగర్ కాలనీ వరద ముంపు నుండి కాపాడడానికి 100 కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన నాలా పారంభంతోపాటు పలు పనులు ప్రారంభిస్తారన్నారు. మే ఒకటో తారీకు నుండి 31 వరకు కార్మికుల మాస ఉత్సవాన్ని పురస్కరించుకొని సుమారు 7000 మంది కార్మికులకు ఉచిత బీమా కల్పించనున్నారన్నారు. కాజీపేట ఫాతిమా నగర్ లోని సెయింట్ గాబ్రియల్ పాఠశాల మైదానంలో జరిగే కేటీరా బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు.

మేడారంలో భక్తుల సందడి

నవతెలంగాణ- తాద్వాయి



మేడారంలో సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతల కు గురువారం భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. జంపన్న వాగు వద్ద పుణ్య స్థానాల ఆచరించి, కళ్యాణ కట్ట వద్ద తలనీనాలు సమర్పించి, గద్దెల వద్దకు చేరు కుని వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా, సరిహద్దు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో భారీగా తరలివచ్చారు. వీరికి ఎండోమెంట్ ఈవో రాజేంద్రం



ఆధ్వర్యంలో ఎండోమెంట్ అధికారులు, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు సకల సౌక ర్యాలు కల్పించారు. వనదేవతలను దర్శించుకున్న అనంతరం బయట చెట్ల కింద విడిది చేసి సహపంక్తి భోజనాలు చేసి అనంతరం స్వగ్రామాలకు తిరుగు ప్రయా ణం చేశారు. పూజారులు కొక్కర కష్ణయ్య సిద్ధబోయిన రమేష్, మునీందర్, లక్ష్మణరావు, అరుణ్, కాక సారయ్య, కాక కిరణ్, ఎండోమెంట్ అధికారులు క్రాంతి, రాజేశ్వర్, రమాదేవి, జగదీశ్వర్, బాలకృష్ణ మధు తదితరులు పాల్గొన్నారు.



వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేయాలి

నవతెలంగాణ-గణపురం

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళా శక్తి కేంద్రం విమెన్ వెల్ఫేర్ అధికారి డి. కళ్యాణి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి, అధ్యక్షతన వయో వృద్ధుల సంక్షేమం-చట్టాల అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళ్యాణి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి అధికారులు వృద్ధులతో మమేకమై వారి పోషణ జీవనశైలి పట్ల దృష్టి సారించాలన్నారు. వారికీ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుపాలన్నారు. తల్లి తండ్రులను పోషించే బాధ్యత వారి పిల్లలకు వారి బంధువులదే అన్నారు. సఖి కేంద్ర అడ్మిన్ గాయత్రి మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రుల పోషణకు ఆస్తులు తిరిగి జప్తు చేసుకునే అధికారం ఉందన్నారు. సిడిపిఓ అవంతి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో వృద్ధులు ఎవరు కూడా నిరాధారణకు గురి కాకుండా ప్రతి ఒక్కరు చూడాలన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు ప్రధాన భూమిక పోషించి, చట్టాలపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు వద్దుల సంక్షేమం పట్ల కృషి చేయాలన్నారు. వైస్ ఎంపీపీ అశోక్. ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, ఎంపీఓ హరిచంద్ర రెడ్డి. ఏపీవో రాజు. ఏపిఎం ధర్మేంద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వయోవద్ధుల స్థితిగతులపై అవగాహన

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో తాడిచెర్ల ఎంపిటిసి-1 సభ్యురాలు రావుల కల్పన మొగిలి సమక్షంలో వయో వృద్ధుల ఆహార, ఆరోగ్య, వ్యక్తిగత విషయాలపై మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం ఎంపిడిఓ నరసింహమూర్తి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ శ్రీనివాస్, సీడీపీఓ రాధిక హాజరై మాట్లాడారు. 60 సంవత్సరాలు పైబడిన వయో వద్దులు వారి జీవనోపాధి కోసం ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత అవసరాలు, వారికున్న ఆస్తి పాస్తులను వారి పిల్లలనుండి తల్లి తండ్రులను పోషించని యెడల తిరిగి పిల్లల నుండి తల్లి తండ్రులకు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఎటువంటి ఆస్తి పాస్తులు లేని వారికి వయో వద్దుల ఆశ్రమంలో పెట్టి పోషించేలా చూస్తామన్నారు. ఎంపిడిఓ నరసింహమూర్తి మాట్లాడుతూ ఎవరైనా వృద్ధులు బాధల లో ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసి సభ్యులు, ఏపీఓ హరీష్,ఎంపిఓ విక్రమ్, మహి శక్తి సభ్యులు సరిత, మమత, సూపర్‌వైజర్ సరస్వతి అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతి కోసమే....

తపాల శాఖ సబ్ డివిజన్ అధికారి సిహెచ్ రామ్మూర్తి

నవతెలంగాణ - ములుగు

మహిళల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం మహిళా సన్మాన్ పొదుపు పథకాన్ని ప్రవేశపెట్టిందని తపాల శాఖ సబ్ డివిజన్ అధికారి సిహెచ్ రామ్మూర్తి తెలిపారు. గురువారం ములుగు జిల్లా తపాల శాఖ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ కేవలం మహిళలు ఆడపిల్లల కోసమే కేంద్ర ప్రభుత్వం కొత్తగా మహిళా పొదుపు సమ్మాన్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అన్ని పొదుపు పథకాలలో ఇచ్చే వడ్డీ మొత్తం కంటే ఈ మహిళ పొదుపు సన్మాన్ పథకం లో అధికంగా 7.5 శాతం వడ్డీ కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ పథకంలో చేరి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఓ అశోక్, ఎస్పిఎం ప్రశాంత్, పిఏ రమేష్ బిపిఎమ్స్ ఆనందం, నాగరాజు, సుజాత రజనీకాంత్ తదితర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



డీడీ ఎర్రయ్య పెద్ద కుమారుడి జ్ఞాపకార్థం మహా అన్నదానం..

నవతెలంగాణ- తాద్వాయి

ఇటీవల మతి చెందిన మహబూబాద్ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మంకిడి ఎర్రయ్య పెద్ద కుమారుడు మంకిడి ప్రదీప్ కిరణ్ దశదినకర్మకు ఐటీడీఏ పీవో అంకిత్, డిడి పోచం, ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్టర్ తస్లీమా మహమూద్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డిఇ పులుసం నాగేశ్వరరావు, జిల్లా బిసి వెల్ఫేర్ చైర్మన్ లక్ష్మణ్, సామాజిక న్యాయవేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ, విద్యార్థి విభాగం నాయకులు కొప్పుల రవీందర్, ఎస్సీ ఎస్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మాడే బిక్షపతి, వికారాబాద్ తాండూర్ డి ఈ ఎట్టి వెంకన్న, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ ఎట్టి నిర్మల, టి యు టి డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు పొదెం కష్ణ ప్రసాద్, ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకిడి బుచ్చయ్య, ఆదివాసి ఉపాధ్యాయ జెఎసి మాజీ అధ్యక్షులు కొమరం నరసయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, జిల్లా అధ్యక్షులు చింత కష్ణ, జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మంగపేట మాజీ ఎంపిటిసి అయ్యోరి యానయ్య, సిఆర్‌టి ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు కొండ రామయ్య పోదెం రవీందర్, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సర్పంచులు, నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన జ్ఞాపకార్థం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇంత చిన్న వయసులో మత్యు చెందినందుకు బంధువులు, కుటుంబ సభ్యులు కన్నీంటి పర్యంతమయ్యారు.



క్షయ వ్యాధి నిర్మూలన పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని పెద్దంపేట గ్రామంలో అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం క్షయ వ్యాధి నిర్మూలన కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నిర్మూలన, సీజనల్ వ్యాధులు గూర్చి అవగాహన కల్పించారు. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో అంబటిపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యులు జగదీశ్, సర్పంచి సత్యసాగర్, పర్యవేక్షకులు ఎండీ మాసుక్ అలీ, ఏఎన్ఎం శ్రీలత ,ఆశా సమ్మక్క, ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ అశోక్ కుమార్

నవతెలంగాణ - కాటారం

ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శంకరంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ కోరారు. మండలం లో శంకరంపల్లి గ్రామ పంచాయతీలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ ప్రారంభించారు. గ్రామ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఎంపిటిసి బండం రాజమణి మాట్లాడుతూ గ్రామ ప్రజలకి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. శంకరపల్లి గ్రామపంచాయతీ పరిది 18 సంవత్సరాలు నిండిన యువత అందరు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోతే సంతోష్, కోటపర్తి శ్రీను, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ వంశీ కష్ణ, పారా మెడికల్ ఆప్తాలమిక్ అధికారి బి లింగమూర్తి, డేటా ఎంట్రీ ఆపరేటర్ టి మధుసూధన్, హెల్త్ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఎన్ఎం సునీత, నాగరాణి ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్, వీఓఏలకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్



నవతెలంగాణ-గూడూరు

మండలం కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న జేపీఎస్,వీఓఏల దీక్షలకు వేరు వేరుగా గూడూరు కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నునావత్ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామీలు మాట్లాడుతూ కార్యదర్శిలు, వివోఏలు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు న్యాయపరమైనవి కావున తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారికి అండగా కాంగ్రెస్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా పెద్ది రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్మెట్ట

చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి భూమిని అక్రమంగా వేరొకరు పట్ట చేసుకోగా జనగామ కలెక్టర్ కార్యాలయ గ్రీవెన్స్‌లో పలుమార్లు అప్లికేషన్ పెట్టుకోగా ఎవరు స్పందించక పోవడంతో బీఆర్ఎస్ నర్మెట్ట తరిగేప్పుల కన్వీనర్ పెద్దిరాజి రెడ్డి విషయం తెలుసుకొని బాధిత భూక్య వెంకన్నకు గురువారం సంబంధిత వ్యక్తితో మాట్లాడి ఒప్పించి భూక్య వెంకన్నకు రిజిస్ట్రేషన్ కొరకు 12,500 రూపాయల సొంత డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా భూక్యా వెంకన్న మాట్లాడుతూ నా భూ సమస్యను పరిష్కరించడమే కాకుండా రిజిస్ట్రేషన్ కొరకు డబ్బులు ఇచ్చిన పెద్ది రాజిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్యతండా సర్పంచ్ లకావత్ కిరణ్ నాయక్, కారోబార్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడుగా ఎండి అమీర్



నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు ఎస్ఎఫ్ఐ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి అమీర్ అన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా కమిటీ సభ్యుడిగా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన ఎండి అమీర్‌ను జిల్లా కమిటీ సభ్యుడిగా ప్రకటించినట్లు ఎండి అమీర్ తెలిపారు.గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎండి అమీర్ మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ పరిధిలో విద్యార్థి సమస్యల పట్ల అహర్నిశలు కృషి చేస్తున్న నన్ను గుర్తించి రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యుడిగా నన్ను నియమించినందుకు, నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

లైసెన్స్ తీసుకొని దుకాణాలను సీజ్



మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పురపాలక సంఘం పరిధిలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలపై గురువారం మున్సిపాలిటీ అధికారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని షాపులను, నాలుగు బిర్యాని షాపులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సింగారపు కుమార్ మాట్లాడుతూ నేటి వరకు వత్తి వ్యాపార లైసెన్సులు పొందకుండా అనధికారికంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించుచున్న వ్యాపార సముదాయాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ పొందకుండా వ్యాపారాలు నిర్వహించుచున్న వారందరూ సత్వరమే ట్రేడ్ లైసెన్స్‌లు పొంది వ్యాపారాలు కొనసాగించుకోవాలని, లేనియెడల అట్టి వారిని గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం లోపు ఫుట్ పాతులపై వ్యాపార సముదాయాలకు సంబంధించిన బోర్డులు తొలగించని ఎడల మున్సిపాలిటీ సిబ్బంది తొలగిస్తూ ఆయాషాపుల యజమానులపై జరిమానా విధించబడుతుందన్నారు. ప్రతి ఒక్కరూప్లాస్టిక్ బహిష్కరించాలని, ఎవరైనా ప్లాస్టిక్ విక్రయించినట్లయితే అట్టి షాపును సీజ్ చేసి 20వేల రూపాయల వరకు జరిమాన విధించబడుతుందని కమిషనర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ 2023-24 ఆర్థిక సంవత్సరంగాను రెన్యువల్ చేసుకోవాలన్నారు. బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, హొటల్స్ ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్, వార్డ్ ఆఫీసర్లు వెంకన్న, రాంబాయి, ప్రశాంత్, మహేందర్, రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గార్ల

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ రైతులు పండించిన వరి పంటలు కొనుగోలు చేయకుండా,గిట్టుబాటు ధరలు చెల్లించకుండా అన్నదాతలను ఆరి గోస పెట్టారని అలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. స్థానిక ఎవిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టిందని అ సమయంలో రైతులకు భరోసాగా సియం కేసీఆర్ నిలబడ్డారని చెప్పారు. గత ప్రభుత్వాల పాలనలో అన్ని రంగాలలో వెనుక బాటుకు గురైన తెలంగాణను అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కోవాలని కోరారు. అనంతరం పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన విద్యుత్ ఒప్పంద కార్మికుడు వాంకుడోత్ ఉపేందర్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సమ్మేళనంలో ఖమ్మం డిసిసిబి అధ్యక్షుడు కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బానోత్ హరిసింగ్ నాయక్,మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్,ఎంపిటిల ఫోరం మండల అధ్యక్షులు భూక్య మోతీలాల్, శీలం శెట్టి రమేష్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, నూనావత్ జ్యోతి,భూక్య బుజ్జి, భూక్య రాంబాయి,భూక్య భారతి,మాళోత్ జ్యోతి, బానోత్ ఉష,రత్నావత్ శంకర్, జి.సక్రు,బి.శ్రీను,కో-అప్షన్ సభ్యులు ఖదీర్, నాయకులు ఎన్.నరసింహ, రాంజీ, బి.అమర్‌చందు, బి.హరిలాల్, యం.శంకర్, బి.రవి, జె.రమేష్,బి.బాలు,యం.శ్రీను, బి.లక్ష్మారెడ్డి,జి.హరి కిషన్, బి.మురళీ, జి.వెంకటేష్, రమేష్, కొండల్ రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం సభ్యులు



నవతెలంగాణ-తొర్రూరు

చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం పాలకుర్తి నియోజకవర్గ సంఘ సభ్యులు కలిసి తొర్రూరు డివిజన్ కేంద్రంలో చాత్తాద భవన సంఘం నిర్మాణం కొరకు 600 గజాల స్థలము కేటాయించాలని కోరుతూ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకి సిఫారసు చేస్తూ ఇప్పించవలసిందిగా కోరుతూ గురువారం తొర్రూరు జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మున్సిపాలిటీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. వారందరూ సానుకూలంగా స్పందించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా స్థలంఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కురికాల కమలాకర స్వామి, కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్ స్వామి, ఉపాధ్యక్షులు శ్రీ పేరంబుదూరు సంపత్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి కల్లెడ రజిత, కోశాధికారి తిరుక్కోవల్లూరు సందీప్, సహాయ కార్యదర్శి రఘు వెంకట చక్రధర్, సాంప్రదాయ కార్యదర్శి తోమాల శ్రీనివాస స్వామి, గౌరవ అధ్యక్షులు తిరునగరి విద్యాసాగర్, శ్రీమన్ దాస్యం వెంకటేశ్వర స్వామి, పరాంకుశం రఘునారాయణ, తిరునహరి ఉమా మనోహర స్వామి, శ్రీమతి యదుగిరి నిర్మల, యదుగిరి జలంధర్, తిరునగరి వెంకట కృష్ణయ్య, కల్లెడ వెంకటేశ్వర స్వామి, తిరునగరి నరేష్, కేశవ మఠం దుర్గా వరప్రసాద్, శ్రీమతి కేశవ మఠం మంజుల, తిరునగరి శ్రీధర్, శ్రీ పేరంబుదూరు శ్రీనివాస స్వామి, తిరునగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాడుదాం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అనుబంధ సంఘం భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో 137 వ మేడే ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి చికాగో అమర వీరులకు విప్లవ నివాళులు అర్పించారు. పార్టీ మండల సబ్ డివిజనల్ కమిటీ నాయకులు చింతా వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాసి వేస్తూ కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేస్తూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నాయని విమర్శించారు. కార్మికులందరూ ఐక్యంగా ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ,ఉపాధి,కార్మికుల హక్కుల చట్టాల అమలు కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రోజు రోజుకు దేశంలో పెరుగుతున్న హిందూ మతోన్మాదానికి, ఫాసిజానికి వ్యతిరేకంగా చికాగో అమర వీరుల పోరాట స్ఫూర్తితో బలమైన ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి రాసమల్ల ఉప్పలయ్య, రామచంద్ర మురళి, బానోతు హెూలీ, నారాయణ, గుడిబైన రమేష్, కొత్త రామదాస్, ఎర్రమళ్ల వెంకన్న, కందగట్ల రాముడు, వల్లాల మధు, శంకర్, నిరంజన్, చల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన వద్దు, తడిసిన ధాన్యాన్ని కొంటాం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర

దేశంలోనే ఎక్కడలేని విధంగా, కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతాంగానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని పోచంపల్లి,బీసీతండా, అవుతాపురం గ్రామాల్లో మహబూబాబాద్ కలెక్టర్ శశాంకతో కలిసి పర్యటించారు. తొలుత పోచంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. బంగారు చెలిమి తండాలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ దాకా ధాన్యం కొనుగోలు చేపట్టాలని బీఆర్ఎస్ ఆందోళన చేపట్టినా కేంద్ర ప్రభుత్వం వెన్ను చూపిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో ప్రకతి కన్నెర చేయడంతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు. పంట నష్టం వివరాలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, నష్టపోయిన ప్రతి రైతుకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వద్ద నిర్దిష్ట ప్రణాళికలు లేవని, నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే సరైన సమయంలో స్పందించడం లేదని చెప్పారు. అనంతరం అవుతాపురం గ్రామంలో పేదరిక నిర్మూలన, స్త్రీనిధి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. మహిళలు స్వశక్తితో ఎదగాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి, నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు శిక్షణ నేర్పించడంతోపాటు, ఉచితంగా కుట్టుమిషన్ అందిస్తున్నామన్నారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల అబివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు, సర్పంచులు యాదలక్ష్మి మనోహర్, పద్మ దేవేందర్, మంజుల సుధాకర్, భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు విజయ, అనురాధ, జిల్లా సహకార అధికారి ఎస్డీ ఖుర్షీద్, తొర్రూరు ఆర్డీవో రమేష్, సహకార సంఘం చైర్మన్ హరిప్రసాద్, అదనపు పీడీ వెంకట్, డీపీఎం నళిని, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, సివిల్ సప్లై డీటీ నారాయణరెడ్డి, ఏపీఎం నరేంద్ర కుమార్, బీఆర్ఎస్ నాయకులు జలగం శేఖర్, కృష్ణమూర్తి, సీసీ సుధాకర్, సుజాత, పద్మ నూకల అనిల్, వీఓఏలు విజయ, సంధ్య, రజిత రైతులు పాల్గొన్నారు.



జేపీఎస్‌లను విస్మరించిన ప్రభుత్వం







నవతెలంగాణ-పాలకుర్తి

జేపీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె గురువారం ఏడవ రోజుకు చేరింది. సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. జేపీఎస్‌లకు ఉద్యోగాల భద్రత కల్పించే వరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యుగేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు రమ్య విద్యాసాగర్, వెంకటేష్,శిరీష, శ్రీకాంత్, మహేందర్, సంతోష్, సతీష్, కిషోర్, మోహన్, సారయ్య, రాజు, ప్రియాంక, అనూష, పరశురాములు, గణేష్, సాంబరాజు, లింగయ్య కవిత, సంగీత, రమేష్, యూసఫ్ పాషా, విజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో నాలుగేళ్లుగా వెట్టి చేయించుకున్న ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా కార్యదర్శి కారుపోతుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్,ముత్తారం ఎంపిటిసి బొమ్మగాని మానస భాస్కర్, బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బిసి సెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బైరు భార్గవ్, మండల బిసి సెల్ నాయకులు నారగాని ఎల్లయ్య, ఎస్టి సెల్ నాయకులు లాకావత్ రవి, లాకావత్ హతీరామ్ పాల్గొన్నారు.

పెద్దవంగర : జేపీఎస్, ఓపీఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వారి విధులను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేస్తూ జీవోను విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీను, రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సీతారాం నాయక్, నాయకులు హరికృష్ణ, వేణు, పబ్బతి సంతోష్, ఓరిగంటి సతీష్,సాగర్, రవి, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గార్ల : జేపీఎస్‌లను మూడు సంవత్సరాల తరువాత రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కిషన్ నాయక్, రామకృష్ణలు కోరారు. జేపీఎస్‌లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె గురువారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో సమ్మె శిబిరం వద్ద ముగ్గులు వేసి డిమాండ్‌లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ అందోళన నిర్వహించారు. ఈ సమ్మెలో లలిత, సరిత,క్రాంతి, రమేష్, మంగిలాల్, కిరణ్, అభిలాష్,వెంకటేష్, అనిల్, నరసింహారావు, కిషోర్, సురేందర్, రాజేందర్, మహేష్ పాల్గొన్నారు.

మరిపెడ : జేపీఎస్‌ల సమ్మెలో భాగంగా గురువారం మరిపెడ మండల జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు వినూత్నంగ జెపిఎస్ ఆకారంలో కూర్చొని, రంగవల్లులు రూపంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు లెనిన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జక్కుల నరేష్ మాట్లాడారు. నోటిఫికేషన్ ప్రకారం 4 సంవత్సరాలు సర్వీస్‌ని కలిపి సీనియర్ అసిస్టెంట్ స్కేల్ యివ్వాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామోజీ, సుమలత, దశరథ్, అశోక్, సోమేశ్వరి, లావణ్య,అందరూ పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

సంగెం : మండలంలో జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణకు కోసం చేస్తున్న సమ్మె 7వ రోజు పంచాయతీ కార్యదర్శులు కలిసి ముగ్గులు వేసి నిరసన తెలియజేశారు. తాము చేస్తున్న అన్ని పనులను వివరిస్తూ జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటేనే రెగ్యులరైస్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మె శిబిరానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనగాల వెంకట్రామిరెడ్డి, చింతలపల్లి సర్పంచ్ ఇండ్ల రవి కుమార్,మాధవ రెడ్డి, జనగాం రమేష్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో ఇనగాల వెంకట్రామిరెడ్డి 2,000, చింతలపల్లి సర్పంచ్ ఇండ్ల రవికుమార్ 5,000 విరాళం అందజేశారు.ఈకార్యక్రమంలో కార్యదర్శులు రమేష్, రమేష్,కళ్యాణి, స్వప్న, కవితా, అనూష,రేహన,మమత,శ్రావణి, శ్రీదేవి, శ్రీలక్ష్మి, అశోక్, సతీష్, సందీప్, నాగరాజు, వాజిద్ పాల్గొన్నారు.

వీవోఏల సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

నవతెలంగాణ-బయ్యారం

వీవోఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 18వ రోజుకు చేరుకుంది. వివోఏలు చేస్తున్న సమ్మెకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ తరపున సంఘీభావం తెలిపి, సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న మాట్లాడుతూ వివోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ సభ్యులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

గార్ల : ఐకెపి వివోఏలు తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకుండ మొండి వైఖరి అవలంబిస్తుందని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు మేదరమెట్ల గిరిప్రసాద్‌లు అన్నారు. వివోఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపట్టిన నిరవధిక దీక్ష గురువారం 18వ రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణ పురవీధుల గుండా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే వివోఎల డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, వివోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ, సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు బోళ్ల ఉమా, వినోద, నాయకులు అనిత, శ్రీజ, కల్పన, చంద్రకళ, ఫర్జానా, జ్యోతి, విజయ కుమారి, వెంకటలక్ష్మి, స్వప్న, అరుణ, రమా, రజిని,మనోహర్, సైదులు పాల్గొన్నారు.





విద్యుత్ షాక్‌తో బర్రె మృతి



నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యుత్ షాక్‌తో బర్రె మృతి చెందిందని నన్ను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు గుండె పాక ఉప్పలయ్య కోరినట్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నా గుండె బడిన బర్రె మేత కోసం మొదలగా అది మేతమేసుకుంటూ వెళ్లిందని ఆక్రమంలో అక్కడ విద్యుత్ వైర్లు తెగి పడి ఉన్నాయని ఆ క్రమంలో మేతమేసుకుంటూ వెళ్తున్న క్రమంలో విద్యుత్ శాఖ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. బర్రె విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందన్నారు. అ బర్రె చనిపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యుత్ షాక్‌తో చనిపోయిన బర్రె విలువ నష్టం జరిగిందని దాన్ని ప్రభుత్వం, అధికారులు స్పందించి నాకు జరిగిన నష్టాన్ని ఇప్పించి నన్ను ఆదుకోవాలని కోరుతున్నారు.



బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతిని వ్యతిరేకిస్తూ నిరసన దీక్ష

నవతెలంగాణ-పాలకుర్తి

దళిత బంధు పథకంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతిని సీఎం కేసీఆర్ బయటపెట్టాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి సోమశేఖర్, రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వాములు డిమాండ్ చేశారు. దళిత బంధులో ఎమ్మెల్యేల అవినీతిని నిరసిస్తూ గురువారం పాలకుర్తిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్షను చేపట్టారు. దీక్షలో బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్ పవార్‌తో కలిసి వారు మాట్లాడుతూ దళితబంధు పథకంలో 2 లక్షల నుండి మూడు లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల అవినీతిచిట్టా బయటపెట్టాలని డిమాండ్ చేశారు.అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే టిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సోమవరపు దయాకర్, ఆకారపు సురేష్, కొత్తపెల్లి అజయ్, మచ్చ యాకేయ, ఎలపర్తి మారయ్య పాల్గొన్నారు.



నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు, వడగండ్లతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, దెబ్బతిన్న పంటలను సమగ్ర సర్వేలు చేపట్టాలని కోరుతూ ఈ నెల 8వ తేదీన తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాకు మండలంలోని రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, ఉపాధ్యక్షులు జిట్టబోయిన రామచంద్రు, ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు, గట్టి సురేందర్, నరేష్, సతీష్, రణధీర్, రాకేష్, సువర్ణపాక బాబి, దేవేందర్ పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ ఒక వరం : వేణు



నవతెలంగాణ-కొత్తగూడ

ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మెనబోయిన వేణు అన్నారు.గురువారం మండలంలోని గోవిందపురం గ్రామానికి చెందిన ఎల్లబోయిన కుమారస్వామి తండ్రి కొమరయ్యకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పరిపాలనలో సిఎంఆర్ఎఫ్ అంటే పేద ప్రజలకు తెలిసేది కాదన్నారు. రాష్ట్రం రాకముందు సీఎం సహాయనిధిని నామ మాత్రంగా అందించేవారన్నారు. కానీ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న వారందరికీ సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తూ అండగా నిలుస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి జవహర్‌లాల్ నెహ్రూ, గోవిందపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సోలం శ్రవణ్ కుమార్,గ్రామ కార్యదర్శి బోయిని భాస్కర్, పిఎసిఎస్ డైరెక్టర్ ఢిల్లీ మోహన్‌రావు, పోగుళ్లపల్లి సర్పంచ్ అజ్మీర మంగమ్మ రవి,జున్ను అశోక్, కుంజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : కలెక్టర్




నవతెలంగాణ-పెద్దవంగర

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని బీసీ తండా, చిన్నవంగర, చిట్యాల గ్రామాల్లోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చిన్నవంగర ధాన్యం కొనుగోలు సెంటర్ ఇంచార్జి అందుబాటులో లేకపోవడం, ధాన్యం కాంటా పూర్తయిన కూడా మిల్లులకు తరలించకపోవడం పట్ల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు అనంతరం అదే రోజు రవాణా చేపట్టాలన్నారు. ప్రతిసెంటర్లో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైతే అదనంగా తెప్పించుకోవాలన్నారు. టార్పాలిన్లు అవసరమైన రైతులకు కూడా అద్దెకు ఇవ్వాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులకు విక్రయించవద్దన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని,నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, జిల్లా సహకార అధికారి ఎస్డీ ఖుర్షీద్, తొర్రూరు ఆర్డీవో రమేష్, సహకార సంఘం చైర్మన్ హరి ప్రసాద్, అదనపు పీడీ వెంకట్, డీపీఎం నళిని, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, సివిల్ సప్లై డీటీ నారాయణరెడ్డి, ఏపీఎం నరేంద్ర కుమార్, బీఆర్ఎస్ నాయకులు జలగం శేఖర్, సీసీ సుధాకర్, నూకల అనిల్, వీఓఏలు విజయ, సంధ్య, రజిత పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రస్తుతం వేసవికాలం నడుస్తున్నందున ప్రతి ఒక్కరు అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అగ్ని మాపక అధికారి మామిడి భగవాన్ రెడ్డి అన్నారు, గురువారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని రామకృష్ణ, వెంకటేశ్వర థియేటర్, భారత్ గ్యాస్ గోదాంను తనిఖీ చేశారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. అనంతరం హాస్పిటల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మామిడి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ 500 గజాల పైబడి నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ముందు జాగ్రత్త చర్యలతో అగ్నిప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, వర్ధన్నపేట ఫైర్ ఆఫీసర్ భద్రయ్య, సురేష్‌బాబు, సింగ్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్స్ శ్రవణ్, రాజశేఖర్, మహేందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని వృథా చేస్తున్న మున్సిపల్ చైర్మన్

సీపీఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

సుందరీకరణ పేరుతో ప్రజాధనాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వృథా చేస్తున్నారని సీపీఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఆరోపించారు.గురువారం సీపీఎం బృందం అంబేద్కర్‌నగర్‌లో నెలకొల్పిన పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన పార్కు పశుల కొట్టాలకు, పందులకు అడ్డాగా మారాయని తెలిపారు. జిల్లా కేంద్రానికి తలమానికగా ఉన్న జనగామ పట్టణం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నదన్నారు. పట్టణంలో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించవలసిన అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు.లక్షల రూపాయలు వెచ్చించి పార్కులో ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. కానీ వాటికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ స్పందించి పార్కు పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణాన్ని అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వారు కోరారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, కళ్యాణ లింగం, నాయకులు కచ్చగల వెంకటేష్, మారేడు వినోద్, వలబోజు కళ్యాణ్, కొమ్మగోని రాజు, పోతుకనూరి కనుకాచారి తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నెక్కొండ



గుండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దొంగల సరిత రాజు కుమార్తె భవ్య-రాజ్ కుమార్‌ల వివాహానికి ఎఐసిసి సభ్యుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హరిప్రసాద్,ఎస్టిసెల్ ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్ చౌహాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం



ఖానాపురం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న కుమారుని వివాహ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అయోద్యనగర్, వేపచెట్టుతండా గ్రామాల్లో జరిగినవివాహాది శుభ కార్యాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, స్థానిక సర్పంచ్‌లు గొర్రె కవిత రవి, కాస ప్రవీణ్ కుమార్, జరుపుల అశోక్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎకరాకు 50వేలు పరిహారాన్ని అందించాలి : సీపీఐ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అకాల వర్షానికి తడిచి ముద్దైన వరి ధాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా కొనుగోలు చేపట్టాలని, నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి తోట రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాంధవుడిగా చెప్పుకుంటున్న కేసీఆర్ రైతులపై నిజమైన ప్రేమ ఉంటే తలచిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యం అనే తేడా లేకుండా కాలయాపన జరపకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలని సూచించారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం కాంటా చేసి తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల రాజు, కోల రాజ్ కుమార్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం ఏరులై పారుతుంది : చంద్రకళ

నవతెలంగాణ-చెన్నారావుపేట



మహిళా సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు తోట చంద్రకళ అన్నారు. గురువారం మండల పరిధిలోని అమ్మినాబాద్ శివారులో పనికర గుట్ట వద్ద గుడిసే వాసుల కాలనీలో కునుకుల దేవపాల అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు .అన్ని రంగాలలో మహిళలు పనిచేస్తున్నప్పటికీ వివక్షతకు గురవుతున్నారని పెట్టుబడిదారీ వర్గాల ప్రభావంతో మహిళలను మార్కెట్ వస్తువులుగా చూస్తున్నారని, రాష్ట్రంలో దేశంలో మద్యం ఏరులై పారుతుందని మద్యం మత్తులో పసిపిల్లలపై మహిళలపై హింసలు అత్యాచారాలు బాగా పెరిగిపోయాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆరోపించారు. భారత జాతీయ మహిళా సమాఖ్య సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు కనుకుల సరిత, సింగం వెంకట లక్ష్మి, నీరటి రజిత, ఏడ రాధిక,ముడుసు లక్ష్మికూసా లలిత,మగపోతుల సావిత్రి ,ముడుసు పద్మ, కనుకుల కళావతి,నిమ్మ లచ్చమ్మ,రఫియా, షహేనా, అనంతగిరి రేణుక, బండారి రాజమ్మ పాల్గొన్నారు.

సర్పంచ్ సన్మానించిన కలెక్టర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ప్రథమ స్థానంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్ రెడ్డిని గురువారం కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశయ్ సన్మానం చేసి అభినధించారు.

ప్రతీ కుటుంబానికి సంక్షేమ పండగే : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు పండుగల అందిస్తున్నారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు.ఇంటింటా జెండా పండుగా కార్యక్రమంలో భాగంగా గురువారం 40వ డివిజన్ కార్పొరేటర్ మారుపల్లి రవి ఆధ్వర్యంలో డీకే నగర్‌లోబిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి ఇంటింటా జండా పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్, కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో గొప్ప పాలన అందిస్తున్నదని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో అందుతున్నాయని, అధికారం చేపట్టినప్పటి నాటి నుండి ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసి రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయాన్ని సాదిద్దామన్నారు. పోయిన సారి 25వేల పైచిలుకు మెజారిటీ ఇచ్చారని ఈసారి ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుండి 50వేలు మెజారిటీ ఇచ్చి కేసీఆర్ కానుకగా ఇద్దమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బైరబోయిన ఉమాదామోదర్ యాదవ్, సిద్ధం రాజు, ముష్కామల్ల అరుణసుధాకర్, బోగి సువర్ణసురేష్, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండే రాజు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి

నవతెలంగాణ-మట్టెవాడ



హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం కోసం శంకుస్థాపన చేసే స్థలాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌లు బుధవారం పరిశీలించారు. శంకుస్థాపనకు సంబంధించిన పనులను తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ దగ్గరుండి పర్యవేక్షించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నాయుడు పంపు వద్ద బిఆర్ఎస్ నూతన కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని గురువారం మంత్రి కేటీఆర్ చేతుల ప్రారంభించేందుకు సర్వసిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు మారుపల్లి రవి, సోమిశెట్టి ప్రవీణ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆహార శుద్ధి పరికరాల ప్రదర్శన

నవతెలంగాణ-వరంగల్

హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆహార శుద్ధియంత్ర పరికరాల ప్రదర్శన రేపు నిర్వహిస్తామని వరంగల్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు వరంగల్, హనుమకొండ, మహబూబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, జనగామ చెందిన సంబంధిత డీఆర్‌డీఏ, ఎంఈపీఎంఏ ఎస్సీ, బీసీ కార్పొరేషన్ అధికారులు పాల్గొని ఆహారశుద్ధి పరిశ్రమలలో గల అవకాశాలను వివరిస్తారని, వివిధ పథకాలకు సంబంధించిన స్వయం సహాయక గ్రూప్ సభ్యులు ఫుడ్ ప్రాసెసింగ్ పథకం, దరఖాస్తు దారులు, దళిత బంధు ఇతర ప్రభుత్వ పథకాల లబ్దిదారులు ఇట్టి ప్రదర్శనకు హాజరై ఆహార శుద్ధియంత్ర పరికరాల పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అడిషనల్ కలెక్టర్ కోట శ్రీవత్స

నవతెలంగాణ-కాశిబుగ్గ



మొక్కజొన్న రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా అడిషనల్ (రెవెన్యూ) కలెక్టర్ కోట శ్రీవత్స పిలుపునిచ్చారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో ఖిలా వరంగల్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల కొనుగోలు కేంద్రా న్ని అడిషనల్ కలెక్టర్ శ్రీవత్సవ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మక్కలను నాణ్యత ప్రమాణాలతో తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరపొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దిడ్డీ భాగ్యలక్ష్మి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రసాద్‌రావు, ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్, సీఈఓ కుమారస్వామి, డిసిఓ సంజీవరెడ్డి, గ్రేడ్-2 కార్యదర్శులు తోట చందర్ రావు, బియాబాని, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-సంగెం

కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా 1కోటి 24లక్షల 81వేల రూపాయలతో గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ సీఎం కావడం మన అదృష్టం అన్నారు. గత పాలకుల హయాంలో తెలంగాణ ప్రాంతానికి ఎంతో ద్రోహం జరిగిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు ప్రపంచ దేశాలలో అగ్రభాగాన రాష్ట్రాన్ని నిలబెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను విస్మరించాయని, రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమ, నాణ్యమైన కరెంటు, పంటపెట్టుబడీ అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని బిజెపి అడ్డుకుంటుందని, మనకు రావాల్సిన నిధులు ఇవ్వడంలేదన్నారు.

అభివృద్ధి పనుల వివరాలు...

9 లక్షల రూపాయలతో ఈద్గా, ఖబరస్తాన్, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. 12 లక్షల రూపాయలతో వ్యయంతో పల్లె ప్రకృతి వనం, 12.60 లక్షలతో స్మశాన వాటిక, 15 లక్షలతో మహిళ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, 36.21 లక్షలతో 500మెట్రిక్ టన్నులు సామర్థ్యం గల గోదాం ప్రారంభించారు.మహిళ సంఘాలకు సబ్సిడీ ట్రాక్టర్,వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు నల్లబెల్లిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మారినేని రవీందర్ రావు, రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జెడ్పిటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కందగట్ల కళావతి, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి,స్థానిక యంపిటిసి కట్ల సుమలత, కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ అలీ, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,సర్పంచులు కుమారస్వామి, స్వప్న అశోక్, రజనీ రాము, రజిత రమేష్, కిశోర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





వ్యాధి బాదితుడికి రెండు లక్షల ఎల్ఓసీ...

పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామానికి చెందిన కే.వీరస్వామి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అతనికి మెరుగైన చికిత్సకోసం సీఎం సహాయనిధి నుండి రెండు లక్షల రూపాయలు మంజూరుచేయించి గురు వారం హనుమకొండలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎల్ఓసి లెటర్ అందచేశారు.

ఐకేపీ సెంటర్ రద్దుచేసి ఏఎంసీకి కేటాయించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని ఐకెపి సెంటర్‌ను రద్దుచేసి ఏఎంసికి కేటాయించాలి అని మండల కేంద్రానికి చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ఆవరణలో గురువారం రైతులు మీడియాతో మాట్లాడారు. గత సంవత్సరం ఐకేపీ ద్వారా కొనుగోలు కేంద్రం నిర్వహించడం ద్వారా ఈ సంవత్సరం కూడ వారికే అవకాశం కల్పిస్తే రైస్ మిల్లుల వారు చెప్పిందే ఐకెపి సిబ్బంది పాటిస్తున్నారని, రైతుల గురించి పట్టించు కోవడంలేదని ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వారం రోజులు కావస్తున్నప్పటికీ కాంటాలు వేయకుండా అలసత్వం వహించుటలో సంబంధిత సిబ్బంది మిల్లుల వారితో కుమ్మక్కు అయ్యారని అనుమానం వస్తుందని ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారే తప్పా... కాంటాలు నిర్వహించుటలో రైతులపై శ్రద్ధ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2001 లో మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి ఆధ్వర్యంలో నిర్వహించారని, ఆ సమయంలో వారు మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని మాత్రమే మార్కెట్ ఆవరణలోకి పంపించి కాంటాలను సత్వరమే నిర్వహించారని రైతులు కొనియాడారు.ప్రస్తుతం ఐకెపి వారికి అవకాశం కల్పిస్తే స్థానిక రైతులను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేడు ఐకెపి సిబ్బంది ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా అందరి ధాన్యాలను లోనికి పంపించి, రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. సీఎం మొదలుకొని సంబంధిత మంత్రి వరకు పేపర్ల ముందు, టీవీల ముందు తడిసిన ధాన్యాన్ని గింజ పోకుండా కొంటామని చెప్పినా ఆ నిబంధన కేవలం ప్రకటనలకే సరిపోతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఐకెపి వారి నుండి కొనుగోలు కేంద్రాన్ని రద్దు చేసి, ఏఎంసి వారికి కెటాయించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆరోపణలను స్థానిక ఏపిఎం కృష్ణమూర్తిని వివరణ కోరగా పర్వతగిరి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ గురించి డిఎస్ఓ, పిడిలకు విషయాన్ని చేరవేశానని, అలాగే కేటాయించిన రెండు రైస్ మిల్లుల వారిని సంప్రదించగా ఒక మిల్లు అతను స్థలం లేదని, మరొక మిల్లు అతను రెండు రోజులు ఆగాలని చెప్పినట్లు తెలిపారు. రేపటినుండి నుండి కాంటాలు ప్రారంభిస్తామని తెలిపారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం : ఏసీపీ

నవతెలంగాణ-పాలకుర్తి



ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని వర్ధన్నపేట ఏసీపి సుందరగిరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని వావిలాలలో వావిలాలలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో న్యూ స్టార్ కుంగ్ ఫు కరాటే శిక్షణను మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్‌తో కలిసి ఏసీపి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత శిక్షణ విద్యార్థిని, విద్యార్థులకు ఆత్మస్థైర్యానికి ఉపయోగపడు తుందన్నారు. బాలికలు ధైర్యంతో ఉండాలని, క్రమశిక్షణకు శారీరధారుఢ్యానికి కరాటే అవసరమని, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవిందర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంట పద్మ భాస్కర్, పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్, విద్యాశాఖ నోడల్ అధికారి యాకయ్య, స్టార్ కుంగ్ ఫు కరాటే శిక్షకుడు గుగ్గిళ్ళ దేవేందర్,ఉపసర్పంచ్ కోలా విజయరాజు, ఎంపీటీసీ మౌనిక అశోక్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌లు లింగయ్య, కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, చెన్నూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ చోరీ కేసులో ఒకరు రిమాండ్

నవతెలంగాణ-దంతాలపల్లి

టూ విల్లర్ పల్సర్ బైక్ ని దొంగలించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండల కేంద్రంలో యాకన్న మెకానిక్ షాప్ ముందు పల్సర్ బైక్ పెట్టగా అది దొంగలించగా దాని యజమాని తాడ శివ శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నరసింహులపేటకి చెందిన బేతమల్ల నరేష్ నేరస్తులుగా గుర్తించి గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి

నవతెలంగాణ-నెక్కొండ



సూరిపల్లి మాజీ ఎంపిటిసి ఎంపీటీసీ ఘంటా దయాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతుదేహానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంఘాన్ని సూరయ్య సొసైటీ చైర్మన్ ఘంటా దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

కుక్క దాడికి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-నెక్కొండ



వీధి కుక్క దాడిలో గాయపడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన సట్ల వీరమ్మ(70) బుధవారం మధ్యాహ్నం తన ఇంటి ముందు నిద్రిస్తుండగా వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. కుటుంబ సభ్యులు ఎంజిఎం తరలించగా వీరమ్మ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది.

కేసీఅర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశుధ్య సిబ్బందికి వేతనంలో రూ.1000 పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో పారిశుధ్య సిబ్బంది ఏర్పాటు చేసిన క్షీరాభిషేక కార్యక్రమంలో మేయర్ పాల్గొని పారి శుధ్య సిబ్బందితో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల తీరుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య సిబ్బంది, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా మహిళ సిబ్బందికి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరు గుతున్నదని, మిగితా సిబ్బందికి బల్దియా తరపున ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ రిజ్వానా మసూద్ షమీం, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఆడ శిశువును అమ్మకానికి పెట్టిన వైనం..!

నిందితునిపై కేసు నమోదు చేసిన పోలీసులు

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామంలో ఆపద్బాంధవుడిగా ఉండవలసిన ఆర్ఎంపీ డాక్టర్ పైశాచిక ఆనందం కోసం కీచకుడిగా మారాడు. తల్లి ప్రేమను అందుకోలేని దీనస్థితి ఆ చిన్నారిది. తండ్రి లాలనకూ నోచుకోని దుస్థితి ఆ శిశువుది. తల్లిదండ్రుల సంరక్షణలో హాయిగా ఎదగాల్సిన ఆ పసిపాపను కన్నతండ్రే బొమ్మలా ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నించిన అమానవీయ ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన గడ్డమీద యాకమల్లు ఆర్ఎంపి డాక్టరుగా పనిచేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు భార్యలు ఉండగా వారికి ఒక్కరికి ఇద్దరు చొప్పున నలుగురు సంతానం కాగా రెండో భార్య గర్భం దాల్చి నిండు చూలాలిగా ఉంది. ఇదిలా ఉండగా యాకమల్లు రెండో భార్య చెల్లెలితో అక్రమ సంబంధం పెట్టుకోగా ఆమె గర్భం దాల్చి గత నెల27వ తేదీన ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఐదు రోజుల ఆడ శిశువును ఈ నెల 1వ తేదీన అమ్మేందుకు యత్నించగా స్థానిక అంగన్వాడి టీచర్ జ్యోతి సమాచారం మేరకు చైల్డ్‌లైన్, ఐసీడీస్ అధికారులు సంయుక్తంగా 2వ తేదీన శివరాంతండా శివారులో శిశువుతో అమ్మేందుకు సిద్ధంగా ఉన్న యాకమల్లును పట్టుకున్నారు. ఐసిడిఎస్ అధికారి మోదే మాధవి లత పిర్యాదు మేరకు ఎస్సై బండారి రాజు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శిశువు ఆరోగ్య రీత్యా గ్రామ వీఆర్ఏ పూచీకత్తుపై తల్లి వద్దకు చేర్చారు. సమాజంలో ఆదర్శంగా ఉండవలసిన ఆర్ఎంపీ డాక్టర్ నీచపు వ్యవహారపు శైలిలో జీవితాన్ని నాశనం చేసుకోవడమే కాకుండా నమ్ముకున్న జీవితాలను సైతం అంధకారంలోకి తోసి వేశాడని స్థానికులు అసహ్యించుకుంటున్నారు. ఈ ఘటన గ్రామానికి ఒక మాయని మచ్చ వంటిదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సర్పంచ్ విరాళం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ గుడి నిర్మాణానికి పడమటి కేశవపూర్ సర్పంచ్ గిద్దల రమేష్ తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం అందించారు. 20,101 రూపాయలు చిట్యూరు రాజు తన తండ్రి జ్ఞాపకార్థం కూడా అందించారని తెలిపారు. అలాగే మండలంలోని ఎవరైనా దాతలు ఈ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

పోస్టాఫీసు ఖాతాల కంప్యుటరీకరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలో ఉపతపాల కార్యాలయంలోని పోస్టాఫీసు ఖాతాలన్నిటిని కంప్యుటరీకరణ చేసి, ఆయా ఖాతాల యొక్క బ్యాలన్సులను ఆన్లైన్‌లో అప్డేట్ చేస్తున్నారని నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ యస్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నారావుపేట ఉప తపాల కార్యాలయంలోని పోస్టాఫీసు ఖాతాదారులందరూ తప్పకుండా, తమ వద్దఉన్న అన్ని రకాల పోస్టాఫీసు పాసుపుస్తకాలను చెన్నారావుపేట ఉప తపాల కార్యాలయంలో పోస్ట్ మాస్టర్‌కి అందజేసి తమ ఖాతాల యొక్క బ్యాలన్సులను తనిఖీ చేసుకొని, వాటిని ఆన్లైన్‌లో అప్డేట్ చేయడానికి ఖాతాదారులు సహకరించి ఈ అవకాశాన్ని ఖాతాదారులు వినియోగించు కోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ అచ్చు రమేష్, మెయిల్ ఓవర్ సీర్ అశోక్, వీరభద్రయ్య, పోస్టల్ సిబ్బంది వడ్లకొండ రాజ్ కుమార్, సునీల్, నిఖిల్ పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్‌లో గురువారం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా గడ్డం యాకాంబరం, ఉపాధ్యక్షులుగా పసునూరి వినయ్, ప్రధాన కార్యదర్శిగా ఆబర్ల యాక రాజు, కార్యదర్శులుగా కొండేటి వెంకటేష్, ఒగ్గు వెంకటేష్, కోశాధికారిగా ఒగ్గు శ్రీను, సలహాదారులుగా ఒగ్గు దర్గయ్య, పోడేటి దయాకర్, నకిరేకంటి రామచందర్, పసునూరి మంగయ్య, ఒగ్గు యాకయ్యలు ఎన్నికయ్యారు. మండలంలోని దౌలత్ నగర్‌లో గురువారం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక కావడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా బర్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా గాదరి రవివర్మ, ప్రధాన కార్యదర్శిగా ఐలపాక అనిల్, సహాయక కార్యదర్శిగా బర్ల,అశోక్, కోశాధికారిగా గాదరి హరీష్,ఉప కోశాధికారులుగా ఐల పాక రవీందర్, ఐలపాక, నాగరాజు ముఖ్య సలహాదారులు గాగాదరి ఉప్పస్వామి,ఐలపాక ఉప్పలయ్య, బర్ల యాకయ్య, బర్ల వెంకన్న,గడ్డం ఉదయ్, డైరెక్టర్‌లుగా ఐలపాక రాజు, ఐలపాక అశోక్, గాదరి బాబు, బర్ల యాకుబ్ (అరుణ్), గడ్డం కరు ణాకర్‌లు ఎన్నికయ్యారు.





ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజన్ కేంద్రంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహన వేలం అధికారుల ఆదేశానుసారం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్ తెలిపారు. ఈనెల 6న, ఐదు ద్విచక్ర వాహనాలకు గానూ, 4 పనిచేసే బైకులు, 1 స్క్రాబ్ వాహనం వేలం వేయనున్నట్లు సీఐ పేర్కొన్నారు.

స్వరాష్ట్ర సాధనలో తన త్యాగం రాష్ట్ర మంతటా తెలుసు

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



స్వరాష్ట్ర సాధనలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, మలి ఉద్యమంలో తొలి దళితుడిగా తాను చేసిన త్యాగం చరిత్రగా నిలుస్తుందని, నాడు సదాలక్ష్మి, నేడు తాటికొండ రాజయ్యకు ఆ పేరు ఉందని, నియోజకవర్గమే కాదు, తెలంగాణా అంతటా తెలుసునని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా అధినేత కేసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నేడు హనుమకొండలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం, తదుపరి సెయింట్ గాబ్రియేల్ పాఠశాల ఆవరణలో జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ వస్తున్నారని, నియోజక వర్గం నుంచి 2వేలమందికి తగ్గకుండా ప్రజా, పార్టీ ప్రతినిధులు తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇన్చార్జి ఆకుల కుమార్, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఎర్రోళ్ల కుమార్ గౌడ్, పోలేపల్లి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, వారాల రమేష్, రమేష్ నాయక్, సర్పంచ్ సురేష్ కుమార్, జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, ఎంపీటీసీలు బెల్లపు వెంకటస్వామి గుర్రం రాజు, యూత్ నాయకులు మారేపల్లి ప్రసాద్ బాబు, ఆకారపు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని మత్స్య శాఖ జిల్లాఅధికారి నాగులు అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో మత్స్యకారుల నూతన సభ్యత్వ నమోదు స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మత్స సొసైటీ అధ్య క్షుడు మునిగెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండల సొసైటీలో 72 మంది మునుపు ఉండగా, 56మంది నూతనంగా చేరారని తెలిపారు. ఎందుకుగాను స్క్రీనింగ్‌లో వలవిసరడం ఖర్చు వల వేయడం, ఈత విధానం, తెప్ప మీదచెరువులోకి వెళ్లడంవంటి పరీక్షలు నిర్వ హించినట్లు తెలిపారు. మత్స్య సొసైటీలో సభ్యత్వం గల వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుబాటులో ఉంటాయని అంతేగాక ఉచిత భీమా సౌకర్యం ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు రూపాయలు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియాకు అర్హులన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీనియర్ ఇన్స్పెక్టర్ వాచ్యా నాయక్, ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుస్సా మల్లేశం, జిల్లా అధ్య క్షుడు నీల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, సొసైటీ కార్యదర్శి అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు రాజు, మునిగెల రమేష్, గోనెల వెంకన్న, కిష్టయ్య, రాజయ్య పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-కొత్తగూడ

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి పాలసీ రీసెర్చ్ రాష్ట్ర ఇంచార్జ్ ఓకే రాజు నాయక్ విమర్శించారు. గురువారం కొత్తగూడ మండలంలో పర్యటించిన ఆయన అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం నిరవధిక సమ్మె చేస్తున్న వివోఏలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో అన్నదాతలు విలవిలలాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చిన దశలో అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని అన్నదాతలు కన్నీళ్లు పెడుతుంటే రైతులను ఓదార్చాల్సింది పోయి సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. రైతన్నలకు పంట నష్టం ఇచ్చేవరకు రైతన్నల తరపున బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు యాదగిరి మురళి, తోటకూరి మధు, కొత్తగూడ బూత్ అధ్యక్షులు గంగాపురం బిక్షపతి, బీజేవైఎంజిల్లా కార్యదర్శి వజ్జ రవి, శక్తి కేంద్ర ఇంచార్జి బుర్క సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

సారస అధ్యక్షుడుగా ఈదునూరి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ సామాజిక రచయితల సంఘ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నెక్కొండ మండలముకి చెందిన రచయిత, కవి డాక్టర్ ఈదునూరి వేంకటేశ్వర్లును నియమించినట్లు సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశంలు తెలిపారు. ఈ మేరకు వారికి నియామక ఉత్తర్వులను అందించారు. అనంతరం సతీష్‌రెడ్డి, రాజేశంలు మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి రచయితలేనని, ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళను కదిలిస్తుందని, రచయితలు సమాజ వికాసానికి కృషి చేస్తూ సామాజిక అంశాలపై దృష్టిని కేంద్రీకరించి తమ రచనలు చేయాలన్నారు. ఈ సందర్భంగా గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు సతీష్‌రెడ్డికి, రాజేశంకి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభాకర్, యాకోబురాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా వినియోగదారులు తగిన మెళుకువలు జాగ్రత్తలు పాటించాలని డిఈ బిక్షపతి తెలిపారు. మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో గురువారం విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక సర్పంచ్ గటిక సుష్మ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు డిఈ బిక్షపతి అవగాహన కల్పించారు.అనంతరం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి మాధవరావు అనే రైతు రెండు కాడెద్దులు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా ఆ రైతుకు 80 వేల రూపాయల నష్టపరిహారం చెక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి చంద్రమౌళి,ఉపసర్పంచ్ దర్నోజ్ దేవేందర్, ఏనుగల్ ఏఈ రవి, వార్డు సభ్యులు జీడీ గట్టయ్య, మదూరి రాజు,రైతులు గటిక రామచంద్రు, గాడుదుల మల్లేశం, ప్రభాకర్, అశోక్, సాంబయ్య, ఐలయ్య, తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులకు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి


నవతెలంగాణ-పర్వతగిరి


వరి ధాన్యాన్ని ఆరబోయడానికి రైతులకు ఐకెపి సెంటర్‌ల ద్వారా ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ మండల నాయకుడు అక్బర్ పాషా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.వరిధాన్యం రోడ్ల పై పోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ఐకేపీ సెంటర్, స్థానిక సర్పంచ్‌లు తగు స్థలాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.అలాగే పోలీస్ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని,కేవలం అధికారులు నామామాత్రంగా పర్యవేక్షణలు చేసి అప్పుడే విస్మరించడం బాధాకరం అని అన్నారు. మండలంలో ఎక్కడ చూసిన రైతులు బాధ్యతరహిత్యంగా రోడ్లపై వడ్లు అరబోయడం వల్ల నిండు ప్రాణాలు బలి అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు రైతులకు అవగాహన కల్పించి, రైతులకు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పారిశుద్ధ్య కార్మికులకు 15వేల వేతనం ఇవ్వాలి : ఎంపీపీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి నెలకు రూ.15వేల జీతం చెల్లించాలని గీసుగొండ మండల పరిషత్ అధ్యక్షురాలు భీమగాని సౌజన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సౌజన్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గ్రామపంచాయతీ సిబ్బందికి మల్టీపర్పస్ వర్కర్స్ అనే పేరుతో అన్ని రకాల పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ సచివాలయం ప్రారంభం రోజున పారిశుద్ధ్య సిబ్బందికి కేవలం రూ.వెయ్యి పెంచినట్లు ప్రకటించడం సరికాదన్నారు. గత ప్రభుత్వాలు పంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా, దహన సంస్కారాలకు 5వేల రూపాయలు గ్రామపంచాయతీ నుండి ఇవ్వాలని జీవో ఉండేదని గుర్తు చేశారు. సిబ్బందికి వేసే జీతాలు వారి బ్యాంకు ఖాతాలోనే పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తెల్లవారుజామున లేచి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామాలలో అన్ని పనులు చేస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నారని అలాంటి సిబ్బందికి నెలకు రూ.15వేల జీతం, 8గంటల పని, హెల్త్ కార్డ్ అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.





సంక్షిప్త వార్తలు............



భక్తుల కోసం నిత్య అన్నదానం : ఈఓ

నవతెలంగాణ-మంగపేట

బ్రహ్మోత్సవాల్లో బాగంగా 4 నుండి 10 వరకు సందర్శకులకు నిత్య అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ, చైర్మన్ నూతులకంటి ముకుందం తెలిపారు. గురువారం పినపాక మండలం మూల మల్లారం శ్రీసాయి ఎంటర్ ప్రైజెస్ కు చెందిన పోలిశెట్టి రమణ దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించగా ఈవో, చైర్మన్, నిర్వాహకులు యర్ర శ్రీదర్ బాబులు ప్రారంభించారు. వారం రోజుల పాటు వేలాదిగా తరలివచ్చే సందర్శకులకు దాతల సమాకారంతో నిత్య అఅన్నదానం చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం లోని కోతులనడుమ గ్రామంలో గురువారం భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ హాజరయ్యారు. సింగిల్ విండో చైర్మన్, కేడిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ శ్రీపతి రమరవీందర్‌గౌడ్, స్థానిక సర్పంచ్ రజిత దేవేందర్ రావు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షులు గొడిశాల సమ్మయ్య గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, భీమదేవరపల్లి జడ్పిటిసి వంగ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, ఎంపిటిసి చెవుల కొమురయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, మాజీ ఎంపిటిసి పిట్టల మహేందర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి స్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ - శాయంపేట

మండల కేంద్రంలోని కాకతీయ కాలంలో నిర్మించిన శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మత్స్యగిరి స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి వంగాల పరమేశ్వర్ మట్టెలు మంగళ సూత్రాలు అందజేశారు. ఆలయ అర్చకులు ఆరుట్ల కష్ణమాచారి, యాగ్నికులు రంగనాథచార్యులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి పాల్గొన్నారు. అనంతరం సామల రాజమణి బిక్షపతి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి, గ్రామస్తులు మామిడి శ్రీనివాస్, గన్ను వేణు, భక్తులు పాల్గొన్నారు.

గీత బంధు, బీమా పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ - నడికూడ

తెలంగాణ సచివాలయంలో గౌడ కులవత్తిని ఆధునికరించాలని, గీత బందు ప్రకటించాలని, గీతా బీమా ప్రతి గీత కార్మికునికి వర్తించే విధంగా 10 లక్షలతో పథకాన్ని ప్రారంభించాలని, ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వాలని వివిధ గౌడ కుల సమస్యలపై కేటీఆర్ కు వినతిపత్రాన్ని గోపా జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ గురువారం అందజేశారు. ఎంతో మంది గీతన్నలు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రభుత్వం గీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

7న చలో హైదరాబాద్ : బీఎస్పీ

నవతెలంగాణ ఎల్కతుర్తి

ఈ నెల 7వ తేదీన తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షులు ఆరెపల్లి సారయ్య కోరారు. గురువారం గోడ పత్రిక విడుదల చేసి ఆయన మాట్లాడారు. పార్టీ జాతీయ అధ్యక్షురాలు బేహెంజి మాయావతి వస్తున్నారు అని తెలిపారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ తో 30వేల మంది విద్యార్థుల జీవితాలు ఆందోళనలో పడ్డాయన్నారు. ఉప్పుల చారి, శనిగరం రమేష్, ప్రకాష్, అబిలాష్, దామెర రాజు, అంబాల సంతోష్, ఎర్ర సుమన్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

కీర్తిరెడి ఆశీర్వచనాలు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని హుస్సేన్ పల్లె గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి కూతురు వివాహ వేడుకలు గురువారం జరిగాయి. వసంతాపూర్ గ్రామంలో వంశీకష్ణ శ్రీ కావ్య వివాహ రిసెప్షన్ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ సీరంగి సంతోష్, భూపాలపల్లి జయశంకర్ జిల్లా మాజీ అధ్యక్షులు వెన్నంపల్లి పాపయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతల నిషిదర్ రెడ్డి, ఎరుకల గణపతి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట నాయకులు రమేష్, రామకష్ణ, విద్యాసాగర్, శివ, నాగరాజు, రమాదేవి, సుధాకర్, రాకేష్ రెడ్డి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 6 న ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ అండ్ ఎక్విప్మెంట్ ఎక్స్‌పో

నవతెలంగాణ - ములుగు

పరిశ్రమలు, వాణిజ్య శాఖ చైర్మన్ ఆదేశాలకనుగుణంగా జిల్లా పరిశ్రమల శాఖ ములుగు జిల్లా పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ లో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక బృందాలు, మెప్మా మహిళా సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, దళిత బంధు వ్యవస్థాపకులు, నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ అండ్ ఎక్విప్మెంట్ ఎక్స్పోను ఈనెల 06 న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని స్వయం సహాయక బృందాలు, మెప్మా మహిళా సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు,దళిత బంధు వ్యవస్థాపకులు, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరచుకోగలరని ఆయన కోరారు.

ధైత అమ్మవారికి పంచామృతాభిషేకం

రాత్రి 7 గంటలకు స్వామి వారి ఎదుర్కోలు

నవతెలంగాణ-మంగపేట

బ్రహ్మోత్సవాల్లో బాగంగా గురువారం ఉదయం 10 గంటలకు హేమాచలంలోని ధైత అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. యాజ్ఞికులు అమరవాది మురళీక్రిష్ణమాచార్యుల ఆధ్వర్యం రుత్వికుల బ్రుంధం ధైత అమ్మవారికి చింతామణి జలాలతో శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అంతకు ముందు అర్చక బ్రుందం ఆలయ మాడవీధులలోని ఉప ఆలయాల్లోని దేవతా మూర్తులకు మహానివేదన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్నపనం, మహానివేదన, శ్రీన్రుసింహార్చ సహస్ర నామహవనం కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు స్వామి అమ్మవార్లను హేమాచల మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించి మల్లూరు గ్రామంలోని విశ్రాంతి మండపం తరలించి అక్కడ స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, దేవాదాయ ధర్మాదాయశాక అధికారుల సమక్షంలో నిర్వహించారు.

సదర్శకుల రాక..

బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు



గురువారం సందర్శకులు వందలాదిగా తరలివచ్చారు. బ్రహ్మోత్సవాలు పది రోజులపాటు నిర్వహిస్తుండడంతో ఎదుర్కోలు కార్యక్రమాలను తిలకించేందుకు భారీగా తరలిరావడంతో చింతామణి, ధైత మాత, గర్భాలయంలో భక్తుల రద్ది పెరిగింది. ఎదుర్కోలు సందర్భంగా హేమాచలానికి వచ్చిన సందర్శకులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ నూతులకంటి ముకుంధం తెలిపారు.

కొత్త జంట సందడి

బ్రహ్మోత్సవాల్లో నూతనంగా పెళ్లి చేసుకున్నఓ జంట ఆలయ తిరువీధుల్లో సందడి చేశారు. భద్రాద్రి ఖమ్మం జిల్లా అశాష్ణపురంకు చెందిన ఓ జంట కొత్తగా పెళ్లి చేసుకుని మొక్కులో భాగంగా గురువారం జాతరకు వచ్చారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం కొత్త జంట జాతరలో పర్యటించారు.

చింతామణిలో కోలాహలం


బ్రహ్మోత్సవాలకు హాజరైన సందర్శకులు చింతామని సెలయేరులో స్నానాలు చేస్తూ కోలాహలం చేశారు. వందలాదిగా చేరుకున్న సందర్శకులు చింతామణిలో స్నానాలు చేసేందుకు పోటీలు పడ్డారు. స్నానాలు చేయడంతోపాటు చింతామణి నీటిని పట్టకెల్లేందుకు తమతో తెచ్చుకున్న బాట్లిలో నింపుకునేందుకు పోటీలు పడడంతో ఒకింతా తోపులాట జరిగింది. , చింతామణి నీటితో సకల రోగాలు నయమవుతామనే సందర్శకుల నమ్మకంతో నీటిని పట్టకునేందుకు సందర్శకులు చింతామణి వద్ద బారులు తీరారు.

టెంట్ సామాన్లు బహుకరణ

బ్రహ్మోత్సవాల్లో జరిగే నిత్య అన్నదానం కార్యక్రమానికి వంట సామాగ్రిని దేవాలయానికి కొత్తగా బహూకరించినట్లు నిర్వాహకులు యర్రా







శ్రీధర్ బాబు తెలిపారు. శివరాజు సీతన్న 50 కిలోల గిన్నెలు 5, మండవ స్వాతి, కాకర్ల సన్మోహన్రావు 100 కిలోల గిన్నెలు 2, కాకులమర్రి నర్సింహారావు 50 కిలోల గిన్నెలు 2, మణుగూరు లయన్స్ క్లబ్ హరిబాబు శ్రీనివాసా మెటల్ స్టోర్ 50 కిలోల గిన్నెలు 2, హైద్రబాదుకు చెందిన మధు, కంచెర్ల దుర్గారావు భోజనం టేబుల్లను అందజేసినట్లు నిర్వహకులు యర్రా శ్రీధర్ బాబుబు తెలిపారు.

ఈ నెల 8న నిరుద్యోగ జంగ్ సైరన్ : నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రియాంక గాంధీ ఈ నెల 8న హైదరాబాద్, సరూర్ నగర్ లో పాల్గొనే నిరుద్యోగ జంగ్ సైరన్ సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై, పేపర్ లీక్ లకు నిరసనగా నిరుద్యోగ జంగ్ సైరన్ సభ నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగులకు భతి ఇస్తా మంటూ 2018 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చారని అన్నారు. ఆ ప్రకారం ఈ 51 నెలలకు గాను ఒక్కో నిరుద్యోగికి రూ.1.60 లక్షల నిరుద్యోగ భృతి ప్రభుత్వం బాకీ ఉందని అన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం హన్మకొండ జిల్లాలో అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు



ఎకరానికి 20 వేల రూపాయల నష్ట పరిహారం అందించాలని హన్మకొండ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం గంటలో ఇస్తానని కేసిఆర్ చెప్పిన వారం రోజులవుతున్న అందలేదన్నారు. మాజీ ఎంపి. సిరిసిల్ల రాజయ్య, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, పరకాల నియోజకవర్గ కో-ఆర్డి నేటర్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్. కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ, మేకల ఉపేందర్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖపై మండిపడ్డ మండల సర్వసభ్యులు

నవతెలంగాణ-ఆత్మకూరు

వడగళ్లతో కూడిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు అతలాకుతలం అవుతుంటే వ్యవసాయశాఖ అధికారులు పట్టించుకోడం లేదని మండల సర్వసభ సభ్యులు మండిపడ్డారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయంలో గురువారం ఎంపీపీ మార్క సుమలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దాపురం ఎంపీటీసీ కమలాపురం రమేష్,చౌళ్లపెల్లి సర్పంచ్ కంచ రవికుమార్, గూడెప్పాడ్ ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి యాదగిరి మండల సర్వసభ సమావేశానికి హాజరుకావడం తప్ప రైతులకు అందుబాటులో ఉండట్లేదన్నారు. జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. వ్యవసాయ అధికారి యాదగిరి పై ఎంపీపీ మార్క సుమలత ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంట నష్టం సర్వే చేయాలనీ ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉండకుంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. చెరువుల్లో మొరన్ని కాంట్రాక్టర్ లతో కుమ్మకై పర్మిషన్ లేకుండానే అమ్ముకుంటున్నారని పెద్దాపురం ఎంపీటీసీ కమలాపురం రమేష్ ఇరిగేషన్ అధికారులను నిలదీశారు. ట్రాన్స్ కొ ఉద్యోగులు నిర్లక్ష్యం మూలంగానే కరెంటు సమస్యలు తలెత్తుతున్నాయని ఎందుకు పట్టించుకోవడం లేదని చౌళ్లపల్లి సర్పంచ్ కంచ రవి కుమార్,ట్రాన్స్ కొ ఏఈ రవికుమార్‌ను నిలదీశారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో సమాధానం ఇచ్చారు. ఉపాధి హామీ పనులు అక్కరకు రానిచోట పని చేస్తున్నారని ఎంపీపీ మార్క



సుమలత ఏపిఓ రాజిరెడ్డి ని ప్రశ్నించారు. జడ్పీటీసీ కక్కెర్ల రాధిక, తహశీల్దార్ సురేష్ కుమార్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ చేతన్ రెడ్డి, పశువైద్య అధికారి డాక్టర్ ధర్మ నాయక్, సర్పంచ్‌లు కంచ రవికుమార్, రంపిస మనోహర్, మదాసి రజిత రమేష్,కోరే లలిత, ఎంపీటీసీలు బీరం రజినీకర్ రెడ్డి, బొమ్మగాని భాగ్య రవి గౌడ్,మమత రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ఎక్కువ..ప్రజాప్రతినిధులు తక్కువ

మూడు నెలలకు ఒక్కసారి జరిగే మండల సర్వసభ్య సమావేశనికి అధికారులు రావడంలేదని ప్రజాప్రతినిధులు కూడా రాలేదు. దింతో కొద్దీ మంది అధికార్లతోపాటు నామమాత్రంగా హాజరైన మండల ప్రజాప్రతినిధులతో మండల సర్వ సభ్య సమావేశం గరంగరంగా జరిగింది. నాలుగు సంవత్సరాల నుండి పలుశాఖల అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి రావడం లేదని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో సర్పంచులు ఎంపీటీసీలు మండల సర్వసభ్యసమావేశంకు హాజరు కాకుండా నిరసన వ్యక్తం చేసారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - ములుగు

నాంచారమ్మ జాతరకు వెళ్లే రోడ్డు కోసం రూ 17 లక్షల నిధులను మంజూరు చేయించడంతో గురువారం ములుగు జిల్లా కేంద్రంలో నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో ఎరుకల కులస్తులు రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ములుగు లో జరిగిన కార్యక్రమంలో లోకిని రాజు మాట్లాడారు. వెంకటాపూర్ మండలం రామానుజాపురం గ్రామ సమీపంలో ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతరకు రోడ్డు సౌకర్యం సరిగా లేని విషయాన్ని చెప్పిన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడి తక్షణమే నిధులు మంజూరు కావడానికి సహకరించిన మంత్రి సత్యవతి రాథోడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లుగా జాతర నిర్వహించామని ముున్ముందు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో



తెలంగాణ ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి గంగయ్య, సహాయ కార్యదర్శి పాలకుర్తి ప్రశాంత్ కుమార్, యూత్ కన్వీనర్ వనం రవికుమార్ ,మహిళా కన్వీనర్ పాలకుర్తి ప్రమీల, ములుగు పట్టణం మహిళా విభాగం అధ్యక్షురాలు కూరాకుల సరోజన తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలను అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

జాయింట్ రైట్స్‌లో భాగంగా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ హన్మకొండ, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ వరంగల్ నగరంలోని పలు కంగన్ హాల్స్, ఫ్యాన్సీ స్టోర్లలో తణిఖీలు చేశారు. కరాచీ మెహందీ కోన్‌లలో హానికరమైన రసాయనాలు ఉన్నాయని రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో కరాచీ మెహందీ కోన్‌ల నమూనాను స్వాధీనం చేసుకున్నారు. పిక్రామిక్ యాసిడ్ వంటి రసాయనాలు ఉన్నాయన్న కారణంగా నమూనాలను తీసి, హైదరాబాద్‌లోని డ్రగ్స్ కంట్రోల్ ల్యాబొరేటరీ కి పంపారు. నివేదికలు వచ్చే వరకు వాటి విక్రయాలను నిలిపి వేయాలని దుకాణ యజమానులకు సూచించారు. డిఐ శ్రీ కిరణ్‌కుమార్ జన్ను, డీఈ ఎం అరవింద్ కుమార్, పాల్గొన్నారు.

పోలీసుల ఔదార్యం....

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కొడపాక నరేష్ (తండ్రి) భద్రయ్య కుటుంబ కలహాలతో మతిస్థిమితం కోల్పోయి గ్రామంలో తిరుగుతుండేవాడు. అతని తల్లి సమ్మక్క ఫిర్యాదు మేరకు పోలీసులు మెంటల్ యాక్ట్ సెక్షన్ కింద అతనిపై కేసు నమోదు చేసి జడ్జి సమక్షంలో హైదరాబాద్ లోని ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్ కి తరలించారు. నరేష్ మతిస్థిమితం నుండి సాధారన స్థితికి రావడంతో వైద్యులు పరకాల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో పరకాల సీఐ కిషన్ గురువారం రోజు బాధితుని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కొడుకు సాధారన స్థితికి రావడానికి కషి చేసిన పరకాల పోలీసులకు తల్లిదండ్రులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎస్ఐలు ప్రశాంత్ బాబు, శివకష్ణ, హరికష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణవేణి మరణం బాధాకరం

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు

గుండెపోటుతో మరణించిన కృష్ణవేణి మరణం బాధాకరమని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన దేవునూరి కృష్ణవేణి ఇటీవలే గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా గురువారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,చిత్రపటానికి పూలతో నివార్పించారు. కృష్ణవేణి మరణం బాధాకరమని, ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. తస్లీమా వెంట మహిళ సంఘాల వివోలు, సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

శుభాకార్యాల్లో పాల్గొన్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్, కాళేశ్వరం గ్రామాలలోగురువారం జరిగిన వివిధ శుభకార్యాలలో జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్థివ దేహానికి దుద్దిల్ల శ్రీను నివాళులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్ పూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామంలో సీనియర్ నాయకుడు గ్రామ మాజి సర్పంచ్ ఆకుల నారాయణ అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన పార్థివదేహానికి గురువారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పూలమాలవేసి నివాళులర్పించి అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకం అశోకు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు, కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఎంపిటిసి సల్లా పద్మ ఓదెలు యాదవ్, సర్పంచ్ ఆకుల సమ్మక్క రాజయ్య, మండల రైతు బంధు అద్యక్షులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు

ఎంపీపికి పితృయోగం... పలువురు నివాళులు

నవతెలంగాణ-మల్హర్ రావు

ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు తండ్రి చింతలపల్లి నర్సింగరావు (80) అనారోగ్యంతో ఆయన స్వగ్రామం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు మండలంలోని కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,వివిధ పత్రిక విలేఖరులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు హాజరై నివాళులర్పించారు.

రెగ్యులరైజ్ చేయాలని ధర్నా...

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి ఈరోజు కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు గురువారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్డి ప్రసాద్, సలహాదారులు డాక్టర్ గడ్డం కష్ణ, డాక్టర్ మధుకర్ రావు,డాక్టర్ లక్ష్మారెడ్డి,డాక్టర్ చీకటి శ్రీనివాస్, లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ కల్పన, మంజుల, డాక్టర్ వినుత, డాక్టర్ చంద్రశేఖర్ కిషన్, డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ బ్రహ్మయ్య, రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు

పంట నష్టంపై సర్వే చేసి రైతులను ఆదుకోవాలి

బీజేపీ మండల అధ్యక్షులు కాత్రేవుల రాజుయాదవ్

నవతెలంగాణ-వేలేరు

అకాల వర్షాలవల్ల మండలంలో పంట నష్టపోయిన రైతులను సర్వే చేసి ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు కాత్రేవుల రాజుయాదవ్ గురువారం డిమాండ్ చేసారు. ఆయన తన బృందంతో మండలంలోని బండతండ తదితర గ్రామాల్లో క్షేత్ర పర్యటన చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ఫసల్ బీమా యోజన స్వాగతించకపోవడం దురదృష్టకరమన్నారు. స్వాగతించి ఉంటే రైతులకు మేలు జరిగేదన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకోవాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే చేయకుండా తూతూ మంత్రంగా సర్వే నివేదిక పంపుతున్నట్లు ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకోవాలన్నారు. ఫసల్ బీమా యోజనను రాష్ట్రప్రభుత్వం స్వాగతించేలా వత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అమత రావు, ముద్దసాని వీరన్న, కూరపాటి శ్రీనివాస్,కీర్తి సురేష్, మాలోతు రాజు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలను సీపీఐ పరిశీలన

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో సూరారం గ్రామ శివారులో నష్టపోయిన పంటలను సీపీఐ ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. అదే గ్రామానికి చెందిన, పులింటి రాజయ్య పోలంనేలకు ఒరగడంతో పాటు వడ్లు రాలిపోవడం, గొలుసు నేలకు ఒరిగి మొలక రాగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 10000 ఇస్తామని ప్రకటించింది కానీ, ఒక్కొక్క రైతు ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ మండల కమిటీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని పరిహారం ఇవ్వాలని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్, మండల కార్యవర్గ సభ్యులు సదానందం, చంద మొండయ్య, అంబాల స్వామి ,పట్నం సూర మొగిలి, ఇంజాల పోశయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్టాపనకు పూర్తయిన శక్తిపీఠం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర పంచాయితీ రాంపూర్ గ్రామం బొడ్రాయి ప్రతిష్టాపనకు శక్తిపీఠం పూర్తయింది. గురువారం రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపన శక్తిపీఠం అన్ని హంగులను పూర్తి చేసుకుని దేవతామూర్తుల ప్రతిష్టాపనకు సిద్ధంగా తయారు చేశారు. 150 సంవత్సరాలైనా చెక్కుచెదరని విధంగా ఇంజనీరింగ్ ప్లాన్ ప్రకారం ఐరన్ సిమెంట్ వాడి దిమ్మెను పూర్తి చేశారు. 163 వ జాతీయ రహదారి మరో పాతిక సంవత్సరాలు ఎత్తు పెరిగిన ఆ ఎత్తుకు తగ్గట్టుగా శక్తి పీఠాన్ని ఎత్తులో నిర్మాణం పూర్తి చేశారు.శక్తి పీఠం చుట్టూరా గ్రానైట్ రాయిని నైపుణ్యంతో ఫిక్స్ చేశారు. సందర్శకులు భక్తులు ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ఒత్తిడిలోనూ రక్షణగా ఉండే విధంగా స్టైన్ లెస్ స్టీల్ గ్రిల్స్ తో బందోబస్తు ఏర్పాటు చేశారు. మెట్ల నుండి జారి పడకుండా ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామ నివాసి బొడ్రాయి కమిటీ సభ్యులు శక్తిపీఠం నిర్మాణం విగ్రహాల దాత ఉపాధ్యాయులు పన్నాల శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. మన ముందు తరాల వారికి కూడా గుర్తుండే విధంగా నిర్మించడం జరిగిందన్నారు. రెండు లక్షల పైచిలుకు ఖర్చు వచ్చిందని తెలిపారు. బొడ్రాయి నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్న శ్రీనివాసరెడ్డి కృషిని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. కమిటీ సభ్యులందరూ శక్తి వంచన లేకుండా తమ స్థాయి మేరకు విరాళాలు ప్రకటించడమే కాకుండా గత నెల రోజులుగా బొడ్రాయి ఏర్పాట్లలో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు.

హెూమంలో పాల్గొనేవారు పేర్లు నమోదు చేయించుకోవాలి

రాంపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపనకు ముందు నిర్వహించే హెూమ క్రతువులో పాల్గొనే వారు వారి పేర్లను నాగేశ్వరరావు వద్దకాని సామ రమణమ్మ వద్ద కానీ బొడ్రాయి ప్రతిష్టాపన ప్రాంతంలో ఉండే కమిటీ సభ్యుల వద్ద గాని పేర్లు నమోదు చేయించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు సూచిస్తున్నారు. శుక్రవారం ఉదయం 10:30కు గ్రామ పొలిమేరలో ద్వారములకు తోరణములు గట్టు గణపతి పూజలు, సాయంత్రం5గంటలకు హెూమం, అభిషేకం ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ ఈదునూరి వెంకట పాపిరెడ్డి తెలిపారు.




అవినీతి ప్రభుత్వాన్ని కూలగొడతాం : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి

దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందంటూ స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడం విడ్డూరంగా ఉందని అవినీతి ప్రభుత్వాన్ని కూలగొడతామని త్వరలోనే ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 మంది కి పైగా దళిత బంధు ప్రథకం లో ఒక్క యూనిట్ కు రెండు లక్ష నుండి మూడు లక్షల రూపాయలు తీసుకొని అవినీతికి పాల్పడ్డట్టు స్వయంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను హెచ్చరించడం జరిగిందన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే చెప్పిన వివరమేరకు హైకోర్టు ఈ కేసు ను సుమోటోగా తీస్కొని విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఇప్పటికైనా దళిత బంధు పథకం లో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనట్లయితే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ దోర్నాల భరత్, రేణికుంట్ల లడ్డు రేణికుంట్ల రాజకుమార్ చింటు రేణికుంట్ల శ్రవణ్, నోముల రాజు శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

అద్భుతమైనది క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం



నవతెలంగాణ-వరంగల్

ప్రపంచంలోనే అత్యంత సుందరమైన క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం హనుమకొండ జిల్లా ధర్మసాగర్, కరుణాపురంలో గురువారం క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిర వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్, డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ ప్రకాష్ గోపు, అమెరికాలోని చికాగో దైవజనులు స్టీవెన్, ధర్మసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రపంచంలో అత్యంత సుందరమైన మందిరాన్ని ప్రారంభించారు. మొదటగా భారీ ర్యాలీతో విచ్చేసి చర్చ్ ప్రధాన ద్వారము ప్రారంభించిన అనంతరం పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత చర్చ్ యొక్క మూడు ప్రధాన ద్వారములలో ఒక్కొక్క ద్వారం వద్ద 30 మంది పాస్టర్లతో కలిసి ద్వారాలను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల నుండి సుందరమైన చర్చిని సందర్శించడానికి తండోపతండాలుగా సందర్శకులు తరలివచ్చారు. అనంతరం ఈ ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు దైవజనులు రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్ మాట్లాడుతూ 2016 జూన్ 11 న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం శంకుస్థాపన చేసామని, ఇప్పటికీ దాదాపు 7 ఏళ్లలో రూ. 70 కోట్ల వ్యయంతో 24 ఎకరాల్లో ఆసియా ఖండంలోని అతిపెద్ద చర్చ్ నిర్మించడం వెనకాల సందర్శకుల భాగస్వామ్యం ఉందన్నారు.ఏకకాలంలో 50 వేల మందికి పైగా ప్రార్థన చేసుకునేందుకు వీలుగా నిర్మాణాలు చేపట్టామని అన్నారు. లక్ష మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ట్రై సిటీలోని వివిధ సొసైటీలకు చెందిన దైవ సేవకులు వ్యవస్థాపకులైన డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ ప్రకాష్ గోపు సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ సొసైటీల నుండి బిషప్ డానియల్ కళ్యాణపు, జడ్సన్ అబ్రహం, రెవరెండ్ డాక్టర్ కెఎం జాన్, చిరంజీవి,పుల్ల బాబ్జి, డాక్టర్ డి ఐజాక్, జాన్ మార్కండేయ, ఎం పరంజ్యోతి, టి డేవిడ్, వినయ్ కుమార్, నల్ల డేవిడ్, పాస్టర్ కొర్నేల్ తదితరులు పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో కంఠమహేశ్వర పండగ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ – జమదగ్ని మహర్షి, కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవతల పండుగ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలు గురువారం ఆలయ అభివృద్ధి చైర్మన్ మంథపురం ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభం కాగా, కంఠమహేశ్వర కథ పురాణ కాలక్షేపంతో పాటు, 150 మందికి పైగా గౌడ కులస్తులు కంఠమహేశ్వర మాలధారణ గావించారు. ఈ సందర్భంగా మాలధారణ గావించిన ప్రతి ఒక్కరు బోనాలు ఎత్తుకుని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.ఈనెల8న జరిగే కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గండి విజయలక్ష్మి, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చట్ల యాదగిరి,పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య, పల్లె రవీందర్, మంథపురం అంజయ్య, రామగోని సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం ఓటింగ్ మిషన్ గోదాంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాలను పరిశీలించి అన్ని ప్రభుత్వ సూచనల మేరకు ఉన్నాయో లేవో పరిశీలించి అవసరమైన సలహాలను సూచనలను సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఇన్చార్జి మన్సూర్ అలీ, జనగామ తహసిల్దార్ రవీందర్, ఎన్నికల విభాగం తహసిల్దార్ గంగాభవాని, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



విద్యుత్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తుమ్మల చెరువు తండా శివారు మాల్యా తండాలో చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మాలోత్ యాకుబ్ (52) ఇంటి వద్ద సంపులో ఉన్న నీటి మోటార్ విద్యుత్ సరఫరా రావడంలేదని ముట్టుకోవడంతో విద్యుత్ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం నుండి ఆదుకుంటా మని భరోసా కల్పించారు. పోస్టుమార్టం కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు అమ్మాయిలు, కుమారుడు ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాలు





నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం చిల్లంచర్ల బుర్కితండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమానికి మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబుముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటికి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న వైద్యాధికారులకి తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా వీరన్న, బిఆర్ఎస్ నాయకులు గుగులోతు రాంబాబు, వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామకష్ణ ,వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బయ్యారం : మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చందు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి :అంబేద్కర్ తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని టీఎస్కేతండ పంచాయతీలో పుస్కూరి శ్రీనివాస రావు, సర్పంచు ధారావత్ బాలు నాయక్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు గ్రామీణ పేదలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీటీసీ మంద వీరలక్ష్మి సోమయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుగులోతు వాసు నాయక్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమర్సింగ్ తండ కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ అపావతూ సురేష్ ప్రారంభించారు. ఈ శిబిరంలో డిప్యూటీ డియంహెచ్ సిబ్బంది పాల్గొన్నారు. అమర్‌సింగ్ తండలో జనాభా 1302 ఉండగా, ఇందులో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారు 632 మంది ఉన్నారు. 43 మందికిపైగా కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో దగ్గరి చూపు లేని వారికి కంటి అద్దాలు వెంటనే ఇవ్వడం జరిగింది. దూరపు చూపు మందగించిన వారికి కంటి పరీక్షల ప్రకారం కంటి అద్దాలను వారం రోజులలో తెప్పించి ఇవ్వడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.విజయ్ కుమార్, నూతీ క్రిష్ణ, కంటి వెలుగు సిబ్బంది డాక్టర్ సాయికుమార్, మహేష్, మణికంట, అనిత, ఆశా స్వరుప,అంగన్వాడీ సిబ్బంది భారతీభాయి, కమల తదితరులు పాల్గొన్నారు.



కర్ణాటక ప్రచారంలో పద్మ

నవతెలంగాణ-పర్వతగిరి

కర్ణాటక రాష్ట్రంలో మస్కి నియోజకవర్గంలో ములుగు ఎమ్మెల్యే సీతక్కతో పాటు వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ పాల్గొని అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.

వ్యక్తి మృతి

నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన దుంపోజుల నరేష్ అనే యువకుడు ఎంజీఎంలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం గత ఐదు రోజుల క్రితం దుంపోజుల నరేష్ పని నిమిత్తం మర్రిపల్లి నుండి మండలంలోని తిమ్మంపేట గ్రామం వైపు బైకుపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాలీ ఢీకొట్టడంతో నరేష్ తీవ్ర గాయాలపాయాలయ్యాడు.

వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎంలో చేర్పించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతిని మేనమామ కసవజ్జుల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

వివోఏల సమస్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బిరు యాకయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు

వీవోఏల సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం బాధ్యత తక్షణమే బాధ్యత తీసుకోవాలి ఎం ఆర్ పి యస్ రాష్ట్ర నాయకులు బిర్రు యాకయ్య సిపిఎం మండల కార్యదర్శి పెరుమల్ల తిలక్ బాబు సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండలంలో ఐకెపి విఓఏలు చేస్తున్న నిరవేదిక సమ్మె గురువారం నాటికి 18 వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఎంఆర్పియస్ ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటిస్తూ అనంతరం బిర్రు యాకయ్య మాట్లాడుతూ కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘ సభ్యులతో తమ సంక్షేమ చేయించుకోవడం కోసం చేస్తున్న పని గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధికి ముందు వరసలో నిలబడే మహిళలు వారికోసం ఐక్యత కోసం గ్రామంలో పనిచేసే ఐకెపి వివోఏలుగా ఉన్న వారికి ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రాబోయే కాలంలో సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు రమేష్, శ్రీను, రాము, రాధిక, భాగ్యలక్ష్మి, శ్వేత, నసిహత్ బేగం, హైమావతి, ఇందిర, రాధిక, విజయలక్ష్మి, సరిత, స్వప్న, ఉమ, ఉష, కవిత పాల్గొన్నారు.

శ్రీ బండ గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని బండ్ల గూడెం గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ బండగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహొత్సవం గురువారం వేద పండితులు, భక్తజనుల నడుమ స్వామి వారి అంగరంగ వైభవంగా రమణీయంగా కమనీయంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను మండల కేంద్రం నుండి బండ్ల గూడెం గ్రామం మీదుగా డప్పు చప్పుళ్ళ డోలు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా బండ గుట్ట తరలించారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహొత్సవానికి ప్రత్యేక ట్రాక్టర్లు ఏర్పాటు చేసి దానిపై పట్టు వస్త్రాలు నేచి స్వామివారి కల్యాణానికి సమర్పించారు. ప్రధాన అర్చకులు కృష్ణమాచారి ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు విజయ మనోహర్, కాటన్ విజయ కుమారస్వామి, ఎంపిటిసి బిక్షపతి, మాజీ సర్పంచులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.